సంపుటం 12 సంచిక 259 రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1928

గోలకొండపత్రిక

10—10—1959 హైదరాబాదు శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 నేజీలు 7 నయా పైసలు

101029

మూడో ప్రణాళిక: రాష్ట్రాలతో చర్చలు

బెంగుళూరు: అక్టో 9: వ్యవసాయ ప్రణాళికకై దేశములో యేయాతాం సంపత్తి లభించేది తేల్చుకోడానికి ప్లానింగ్ కమిషన్ వారు నవంబరు, డిసెంబరులలో రాష్ట్రాల ప్రతినిధులను కలసి చర్చిస్తారట. భారతార్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ విదేశ పర్యటననుండి తిరిగి వచ్చిన తర్వాత విదేశీ సహాయముకూడా యెంత లభిస్తుందో తేల్చుకొనిగాని మూడో ప్రణాళిక అంచనాలను స్థిర పరచలేమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ తెలిపారు. ఏమైనా యీ సంవత్సరాంతానికి మూడో ప్రణాళిక రేఖామాత్ర స్వరూపం తయారవుతుందట.

శాస్త్రీయ నాగరకతకు ఇండియా దారిచూపాలి

ప్రధాని నెహ్రూ ఆశాభావం

అగ్రా, అక్టోబర్ 9: ఈనాడు శాస్త్రీయ ప్రాధాన్యం గల నవీన విద్యాభివృద్ధి ప్రపంచంలో అత్యవసరమౌతున్నందున భారతదేశాన్ని వైజ్ఞానికంగా ప్రగతికితొంబోయేందుకు యూనివర్సిటీలు గురుతర పాత్ర నిర్వహించాలని సెయింట్ జాన్ కాలేజీలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ నేడన్నారు. శాస్త్రీయ దృక్పథంతో మానవత్వాన్ని లోల్పోరాదనీ మానవతా పునాదులుగల భారతదేశంలో విద్యారంగం శాస్త్రీయ నాగరకతను సృష్టించగలదనీ నెహ్రూ అన్నారు. ఆయన ప్రాచీన భారత గణిత, భౌతిక శాస్త్ర పరిణతిని అభినందించారు.

ప్రజలకందుబాటైన సాహిత్యాన్ని సృష్టించడమే తక్షణకర్తవ్యం

బొంబాయిరాష్ట్ర విభజనకు దాదాపు అంగీకారమే

కాంగ్రెసు ఉపసంఘం ప్రథమ సమావేశంలో వివరాల సేకరణకు నిపుణుల కమిటీలు ఏర్పడాలని ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టో 9

బొంబాయి రాష్ట్ర పునర్నిర్మాణాంశంపై కాంగ్రెసు అధ్యక్షురాలికి సలహాయిచ్చేందుకు ఏర్పాటైన ఉపసంఘం యీవేళ హోం మంత్రి పండిత పంత్ సదనంలో మూడుగంటలు సమావేశమై చర్చలు జరిపిన ఫలితంగా బొంబాయి రాష్ట్ర విభజన అవసరమన్న అభిప్రాయం అందరికీఉన్నట్లు వ్యక్తమౌతున్నది. ఈ ఉపసంఘం తిరిగి 29 వ తేదీన సమావేశమవుతుంది.

కాంగ్రెస్ అధ్యక్షురాలు నేటి సమావేశంపై విలేఖరులతో మాట్లాడుతూ నిర్ణయమేమీ గైకొనబడలేదనీ బొంబాయి విభజన జరిగితే ఎలాటి సమస్యలుత్పన్నమౌతాయో అలోచింపబడ్డాయనీ మరో రెండు మూడు సమావేశాలలో నిర్ణయం సాధింపబడుతుందనీ అన్నారు.

విభజనే జరిగితే సరిహద్దులు, ఆర్థిక వ్యవహారాలు పరిష్కరించేందుకు నిపుణుల సంఘాలు యేర్పాటుకావాలని సమావేశంలో భావించబడింది. అయితే యీ నిపుణుల కమిటీల నివేదికలు అందేదాకా నిర్ణయాన్ని వాయిదా వేయాల్సిన అవసరంలేదని శ్రీమతి ఇందిర అన్నారు. విదర్భ వ్యవహారంకూడా సమాలోచించబడిందట.

పండిత పంత్ వివరణ

పండిత పంత్ విలేఖరులతో మాట్లాడుతూ అధికారులతోకూడిన నిపుణుల కమిటీల్ని అస్తిఅప్పుల పంపకం, పరిపాలనా వ్యవహారాల విభజనాంశాల నిర్ణయానికి బొంబాయి ప్రభుత్వము యేర్పాటుచేయవచ్చుననీ, బొంబాయి ప్రభుత్వంతోరిత్తే కేంద్రం ఇందుకు సాయపడుతుందనీ అన్నారు- నిపుణులసంఘాలు మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు తగాదాల్ని కూడా పరిష్కరిస్తుందా అన్న ప్రశ్నకాయనప్రస్తుత ఉప సంఘంలో మైసూరు ప్రతినిధి ఎవరూ లేరనీ బొంబాయి - మైసూరు సరిహద్దు వ్యవహారం దీనిచర్చనీయాంశం కాదనీ శ్రీ పంత్ చెప్పారు. మరి కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన గుజరాత్, మహారాష్ట్ర, విదర్భరాష్ట్రాలెప్పుడేర్పాటయ్యేది చెప్పగలదిజ్యోతిష్యుడు, అసలు ఏర్పాటౌతాయో లేదో వాకు తెలిసిన అంశం కాదన్నారు.

ఇక తేలవలసింది ఒక్క విదర్భవిషయమేనన్నమాటఅనిమరోకరుప్రశ్నిస్తే శ్రీ పంత్ ఆ అభిప్రాయం పూర్తిగా పొరబాటూకాదు, పూర్తిగాసత్యమూకాదన్నారు. విదర్భనుమహారాష్ట్రలో చేరిస్తే నాగపూర్ ప్రాధాన్యం నిలుపుతారా అన్న ప్రశ్నకాయన విదర్భ సమస్యఇంకాఆలోచనలో ఉందన్నారు.

శ్రీ చ్యవన్ భావన

విలేఖరులతో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ ప్రసంగిస్తూ చర్చలు సమరసంగా సాగుతున్నాయనీ తాను ఆశాభావంతో ఉన్నానని అన్నారు ఇక ఆర్థికపు సర్దుబాట్లు అనే విషయంలో బొంబాయినగరపు మిగులు చేరదనీ ఆ విషయం చర్చకు రాలేదనీ తెలిపారు.

.....

బోధనాభాషను నిర్ణయించ దగినవారు ఉపాధ్యాయులే

రాజకీయ నాయకులు మాత్రం కాదని శ్రీ సి- డి- దేశముఖ్

మద్రాసు, అక్టోబర్ 9

కాలేజీలు, యూనివర్సిటీల్లో బోధనాభాష ఏది ఉండాలన్న విషయాన్ని నిర్ణయింపదగినవారు ఉపాధ్యాయులేగాని రాజకీయ నాయకులు కారని నేడు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ దేశముఖ్ యీ సాయంత్రం పెసిడెన్సీ కళాశాలలో ప్రసంగిస్తూ అన్నారు.

నెహ్రూ-నీవిన్‌ల చర్చలు పరిసమాప్తి

న్యూఢిల్లీ, అక్టో 9

భారత ప్రధాని నెహ్రూ, బర్మా ప్రధాని జనరల్ నేవిన్‌ల మధ్య పరస్పర శ్రద్ధగల అంశాలపై చర్చలు నేడు ముగిసినవి. నేటి ఉదయం నెహ్రూ రాష్ట్రపతి భవనానికి వెళ్ళి నేవిన్‌తో రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

అంతకుముందు నేవిన్ రాజఘాటుకు వెళ్ళి గాంధీజీ సమాధిపై పూలమాల వేశారు.

బీహార్, యు- పి- లలో వారం రోజులపాటు పర్యటించి తిరిగి వచ్చిన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను కలుసుకొని తన గౌరవార్థం జరిగిన విందులో నేవిన్ పాల్గొన్నారు. నెహ్రూ, కేంద్రమంత్రులు, ఇండియాలోని బర్మా, రష్యా రాయబారులు, బర్మాలోని భారత రాయబారి లాల్జీ మైహారోత్రా ప్రభృతులుకూడ యీ విందుకు హాజరైనారు.

నేవిన్ గౌరవార్థం భారతదేశంలోని బర్మారాయబారి నేటి సాయింత్రం విందు చేశారు-

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ తిరిగి ఢిల్లీ చేరిక

బీహార్, యు. పి లలో వారంరోజుల పర్యటన సమాప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ వారంరోజుల యు. పి. బీహార్ పర్యటనను ముంగించుకొని నేటి మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

నేటి ఉదయం వారణాసినుండి ప్రత్యేక రైలులో అలహాబాద్ వచ్చి అక్కడ గ్రామోద్యోగ శిక్షణ పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. హరిజన ఆశ్రమాన్ని కూడ సందర్శించారు. కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహాదర్ శాస్త్రిని చూడడానికి పపూ ఆసుపత్రికివెళ్ళి 15 నిముషాలు ఆయనతో ఉన్నారు. కొంత కాలంగా జబ్బుపడిఉన్న శ్రీ పురుషోత్తందాస్ టాండన్‌ను కూడ చూశారు. ఆ తరువాత ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళ్ళారు.

ప్రేంచంద్ స్మారక చిహ్నానికి రాష్ట్రపతి శంకుస్థాపన

వారణాసి, అక్టో 9: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న యిక్కడికి 5 మైళ్ళ దూరంలోగల లమాహీవద్ద ప్రేంచంద్ స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేశారు. ఆ భూమిని మున్షీ ప్రేంచంద్ సోదరుడే విరాళమిచ్చారు.

యు. పి. గవర్నర్ శ్రీ వి. వి. గిరి, ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ ప్రభృతులు హాజరైనారు. ప్రేంచంద్ సతి శ్రీమతి శివరాణి కూడ వేదికపై ఉన్నారు.

రాష్ట్రపతి ప్రసంగిస్తూ ప్రేంచంద్ ప్రఖ్యాత హిందీ రచయిత, కళాకారుడు, సంఘ సంస్కర్త అని కీర్తించారు.

ఇంగ్లీషు సైనుబోర్డు లున్న షాపుల్ని బహిష్కరించాలంట

"ఆంగ్రేజీ హటావో" సమ్మేళనంలో డా॥ రామమనోహరలోహియా అభిప్రాయం

హైదరాబాద్, అక్టో 9

భారత ప్రభుత్వ ప్రస్తుత భాషావిధానం ఇంగ్లీషు భాషను రద్దు చేయడానికిగాక ఆభాష నిరపడడానికే దోహదం చేస్తుందని సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర లోహియా గత రాత్రి హిందీ తదితర భారతీయ భాషావాదుల కమిటీ ఏర్పాటు చేసిన 'ఆంగ్రేజీహటావో' సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు-

ఇంగ్లీషును అదనపు అధికార భాషగా ఉంచాలనే భారత ప్రభుత్వ విధానాన్ని ఆయన ఖండించారు. ఇంగ్లీషు సైనుబోర్డులున్న షాపుల్ని బాయ్‌కాట్ చేయాలనీ, శాసనసభలో ఎవరూ ఇంగ్లీషులో ప్రసంగించరాదనీ ఆయనన్నారు.

ఈ సమావేశం అధికార భాషగా వెంటనే ఇంగ్లీషును రద్దు చేయాలని కోరుతూ ఒక తీర్మానం చేసింది ప్రజాస్వామ్య విజయానికి ప్రజల భాషే అధికార భాషగా ఉండాలనీ, ఇంగ్లీషును నిర్బంధ పఠనీయం చేయరాదనీ కూడ తీర్మానాలు చేసింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వందేమాతరం రామచంద్రరావు, [ఎం- ఎల్- ఏ] దేశంలో ఇంగ్లీషు అధికార భాషగా ఉన్నంతకాలం హిందీగాని యితర భారతీయభాషలు గాని అభివృద్ధి చెందవన్నారు. స్వతంత్ర దేశంలో విదేశీభాషకు వ్యతిరేకంగా ఉద్యమం జరగవలసి రావడం విచారకరమన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వీ- వీరభద్రరావు హైదరాబాదులో ప్రత్యేక హిందీ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలన్నారు-

శ్రీ కె- వి- నర్సింహాచారి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇంగ్లీషు దేశంలో అధికార భాషగా కొనసాగనివ్వరాదన్నారు; ఇంగ్లీషు అంటే ద్వేషం లేదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 1959 అక్టోబరు 16వ తేదీ ఉదయం 8 గం-లకు తిరుమలనుంచి బయలుదేరి మద్రాసు వెళతారు. అక్టోబరు 18వ తేదీ మధ్యాహ్నం 1-30 గం-లకు విమానంలో తిరిగి హైదరాబాదు చేరుకుంటారు-

నేడే వరంగల్‌కు ప్రధాని నెహ్రూ రాక

ఆంధ్రప్రదేశ్‌లో 4 రోజుల పర్యటన

హైదరాబాద్, అక్టో 9

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నెహ్రూ రేపు శనివారం ఉదయం 11 గంటలకు విమానంలో వరంగల్ వస్తారు. అక్కడ ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలభవనానికి ప్రారంభోత్సవం, శంకుస్థాపన గావించి విశ్రాంతి తీసుకొని విమానములో బయలుదేరి సాయంత్రం 3-35 లకు హైదరాబాద్ వస్తారు 4 నుండి 4 న్నర వరకూ ఇంటర్వ్యూలిస్తారు. 4-45 లకు రాజభవన్‌లో ఆయన గౌరవార్థం విందు జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు నిజాం కళాశాలలో బహిరంగసభలో ప్రసంగిస్తారు రాత్రి 8 గంటలకు ముఖ్యమంత్రి విందుచేస్తారు.

11వ తేదీ ఆదివారం ఉదయం 7 న్నరకు శాల్లోబైలుదేరి షాద్‌నగర్ వెళ్లి షాద్‌నగర్ బ్లాక్‌లో పంచాయతీ సమితి ప్రారంభోత్సవంచేసి అనధికారులు అధికారుల సమ్మేళనంలో ప్రసంగిస్తారు. ఉదయం 11 న్నరకు పవనవర్తికి వెళ్ళి విశ్రాంతి అనంతరం 3 న్నర గంటలకు కృష్ణదేవరాయపాలిటెక్నిక్‌కు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేసి రాత్రిహైదరాబాదుకు తిరిగి వస్తారు.

12 వ తేదీ ఉదయం 8 గంటలకు విమానంలో నాగార్జునసాగర్‌కు బయల్దేరి వెళ్ళి ప్రాజక్టు పనిని, చారిత్రక శిథిలాలను సందర్శించి మధ్యాహ్నం 3 గంటలకు విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్ళి 4 న్నరకు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోను, 5 న్నరకు బహిరంగ సభలోను ప్రసంగిస్తారు.

13వ తేదీ ఉదయం 6-15 కు ప్రత్యేకరైలులో బయలుదేరి 7-45కు పీరాంవెళ్ళి సహకార నూలు మిల్లుకు శంకుస్థాపనచేసి, 11-30కు నెల్లూరు వెళ్ళి బహిరంగసభలో ప్రసంగించి రేణిగుంట మీదుగా సాయంత్రం 4 గంటలకు తిరుపతివెళ్ళి ఎస్.సి-సి-వందవాన్ని స్వీకరించి, ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపనంచేసిబహిరంగ సభలో ప్రసంగించి, సంగీత కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తారు- రాత్రి రేణిగుంటమీదుగా మద్రాసుకు బయలుదేరి వెళ్ళిపోతారు.

"రాజకీయంగా మనం జంతువులమేమో!"

డా॥ రాధాకృష్ణన్ విమర్శ

కోయంబత్తూరు, అక్టో 9

"బహుశా మనం రాజకీయముగా జంతువులమేమో! ఒకరంటే మరొకరికి ఉంటున్న అసహనంవల్ల ఇలా భావించాల్సి వస్తున్నది." అని భారత ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఇక్కడ పెన్నాలజీ కాలేజీ భవనాలకు ప్రారంభోత్సవం కావిస్తూ అన్నారు.

బ్రిటిష్ ఎన్నికల్లో కమ్యూనిస్టుఅభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కలేదు

లండన్, అక్టో 9

బ్రిటన్‌లో కొద్దిగా విస్తరించినప్పటికీ గట్టి పునాదులైగల కమ్యూనిస్టు పార్టీ యీసారి ఎన్నికలలో మరింత అప్రాధాన్య స్థితికి చేరుకుంది.

బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ బలం 40 వేలు. 18 నియోక వర్గాలలో పోటీచేయగా ఆ ప్రాంతాలలోగల మొత్తం 128882 ఓటర్లకు 8897 మంది మాత్రమే కమ్యూనిస్టులకు ఓటుచేశారు.

1955 లో కమ్యూనిస్టులకు పడిన ఓట్లు. 2 శాతం ఉంటే ఈసారి 0.1 శాతం ఉన్నాయి.

ఒక్కరుతప్ప మిగిలిన కమ్యూనిస్టులందరూ డిపాజిట్లు కూడా దక్కలేదు.

ప్రణాళికాబద్ధమైన అనువాదగ్రంథాల ప్రచురణకు శ్రీకబీర్ సూచన

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆడిటోరియంకు శంకుస్థాపన కావిస్తూ ఆంగ్ల భాషావశ్యకతపై వివరణ

హైదరాబాద్, అక్టో 9

భారతీయ భాషల అభివృద్ధికి విశాల ప్రాతిపదికా నిర్మాణం జరగాలనీ. యీనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలో ఇదొకటనీ, కాగా ఆ దృష్టితో ప్రజల కందుబాటులో ఉండగల సారస్వతాన్ని సృష్టించడానికి పూనుకోవాలనీ కేంద్ర శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆడిటోరియంకు శంకుస్థాపన కావిస్తూ యీ సాయంత్రం ఉద్బోధించారు.

విశాల ప్రాతిపదికమీద భారతీయ భాషల అభివృద్ధికై జరుగవలసిన ప్రజాసాహిత్య సృష్టికోసం ప్రణాళికాబద్ధంగా కృషి సాగాలని ఆయన సూచించారు-

ఆంధ్ర సారస్వత పరిషదధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి [ఎం-పి] సమావేశానికి అధ్యక్షత వహించారు, ఆయన పరిషత్తు 1943 లో స్థాపింపబడినవాటినుండి నిర్వహించిన కృషిని కార్యకలాపాలను పరిశీలించారు- పరిషత్తుకు రాష్ట్రమంతటా వందశాఖలున్నాయి. తెలుగు జనాభా ఎక్కువగా ఉన్న బొంబాయి, పోలాపూర్ ముప్పుగు రాష్ట్రేతర ప్రాంతాల్లో కూడా పరిషత్తు శాఖలు పని చేస్తున్నాయి.

ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ భాషాప్రాధాన్యాన్ని వివరిస్తూ మానవులు యీ భాషాప్రక్రియ ద్వారానే జంతువులకన్న విభిన్నంగా పరిగణింపబడుతున్నారనీ ఇతర లోటుపాట్లు ఎన్ని ఉన్నా భాషవల్లనే మానవుడు ప్రపంచానికి అధినేత కాగలుగుతున్నాడనీ శ్రీ కబీర్ అన్నారు భాష లేకుంటే అభిప్రాయ ప్రకటనకు మరో దారిలేదు. మానవునికి మానవునికి మధ్య, సంతతికి సంతతికి మధ్య భవిష్యత్తును సంపన్నమయం చేయగల రీతిని గతానికి వర్తమానానికి మధ్య వీలైనంత సహకారాన్ని సాధించినది భాషయే అని శ్రీ కబీర్ వివరించారు. అందుకనే అన్నిటికన్న తనకు సన్నిహితమైన భాష పట్ల మానవుడు ఆప్యాయత చూపిస్తాడన్నారు ప్రజల నాగరకతను ప్రతిబింబింపగలది భాషయే అని ఆయన పేర్కొన్నారు భారతీయ భాషల్లోని లోపాలు

భారతీయ భాషలలో కవిత్వం, కథలు, కొంతవరకు నాటకాలు పుష్కలంగా ఉన్నాయి. కాని భాష సమగ్రంగా అభివృద్ధి చెందడానికై అవసరమయ్యే గుణాలు లోపించాయి- చాలా భారతీయ భాషలలో తత్త్వ శాస్త్రంమీద గ్రంథాలే తక్కువ. ఇకపోతే భారతీయ భాషలలో వైజ్ఞానిక సాహిత్యం ఇంకా ప్రభావించనేలేదు- కాగా అభివృద్ధి చెందిన భాషగా పరిగణింపబడుతున్న బెంగాలీలోనే వైజ్ఞానిక సాహిత్యం అంతగా కనిపించదు అని ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ వివరించారు-

ప్రపంచ తత్వ శాస్త్ర చరిత్ర అనువాదానికి సలహా

ఇటీవలనే బెంగాలీ భాషలో ప్రపంచ తత్వ శాస్త్ర చరిత్రకు చెందిన పథను సంపుటం వెల్వడిందని పేర్కొంటూ శ్రీ కబీర్ ఆ పుస్తకాన్ని తెలుగులోకి తర్జుమా చేయించి ప్రచురించడానికి ఆంధ్ర సారస్వత పరిషత్తు పూనుకోవాలని కోరారు ఈ తర్జుమా ప్రచురణకోసం కేంద్ర ప్రభుత్వం రు 750 గ్రాంటుగా ఇవ్వగలదనీ ఆ పుస్తకాన్ని ఏ భారతీయ భాషలోకి తర్జుమాచేసి ప్రకటించినా ఆ గ్రాంటు లభిస్తుందనీ శ్రీ కబీర్ ప్రకటించారు.

[వాలుగవ పేజీ చూడుడు]

వ్యభిచార నిరోధానికి విస్తృతకృషి జరగాలి

శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్బోధ

చండీఘర్, అక్టోబర్ 9

కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఇక్కడజరిగిన అఖిలభారతనైతిక, సాంఘిక పారిశుద్ధ్య మహాసభకు అధ్యక్షత వహిస్తూ స్త్రీలలో పడుపు వృత్తిని నిర్మూలించడానికి దేశములో ప్రజాభిప్రాయాన్ని సమీకరించవలసిన అవసరం ఉందన్నారు.

వ్యభిచార సమస్య చాల పెద్దదనీ. స్త్రీలను యీ వృత్తికి సేకరించేవారిని తీవ్రంగా శిక్షించాలనీ ఆమె అన్నారు. వారశాంతలకు రక్షణ గృహాల్ని నెలకొల్పితే పరిపోదన్నారు వ్యభిచారం వలన కలిగే ప్రమాదాలపై ప్రజలకు ప్రబోధించడంద్వారానే యీసమస్యా శాశ్వతంగా పరిష్కరించబడుతుందన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాలనుండి 300 మంది ప్రతినిధులు వచ్చారు.

సంమాధ్యక్షురాలు డా॥ సుశీలా నయ్యర్ హిమాలయాలలోని కొన్ని కొన్ని ప్రాంతాలలో సహితం ఇంకా స్త్రీలలో వ్యభిచారం కొనసాగుతున్నదన్నారు. ప్రజలు, పోలీసులు గట్టిగా పనిచేసి దీనిని అరికట్టాలన్నారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్ వి. గాడ్గిల్ మూడురోజుల సమావేశాల్ని ప్రారంభిస్తూ యీసమస్యపట్ల దేశంలోని సాంఘిక తదితర ప్రజా సంస్థలు శ్రద్ధ వహించాలన్నారు

వ్యభిచారిణులకు రక్షణ ఏర్పాటు చేసేకంటే, అసలు స్త్రీలు యీ వృత్తి వలలంబించకుండా నిరోధించడంలోనే సుఖం ఉందన్నారు.

ప్రధాన మంత్రి సందేశం

అఖిల భారత నైతిక సాంఘికపారిశుద్ధ్య సమావేశానికి ప్రధాన మంత్రి శ్రీజవహర్ లాల్ నెహ్రూ యీక్రింది సందేశం పంపించారు:-

"నైతిక సాంఘిక పారిశుద్ధ్యసమావేశానికి నా శుభాకాంక్షలు పంపుతున్నాను- ఇటువంటి వ్యవహారాలను పరిష్కరించడంలో స్నేహ సహకార వైఖరిని అవలంబించడం అవసరము-" ఆర్థికాది కారణాలవల్ల సమాజములో అనేక దుర్నాచారాలు వేళ్ళు పాతుకున్నాయి. ఆర్థిక రంగంలో అదుపు చారాలను ఎదుర్కోవలసిఉంది. కారణాలు ఏవైనా, స్నేహ వైఖరితో ఆయా వ్యక్తులను కూడ గట్టుకొని వారి సహకారాన్ని సంపాదించవలసి ఉంటుంది."

.....

కృష్ణాజిల్లాలోవరిపైరుకు తెగులు

విజయవాడ, అక్టోబరు 9

కృష్ణా జిల్లా విజయవాడ, గుడివాడ గన్నవరం తాలూకాలలో మసూరు వెయ్యి ఎకరాల ప్రాంతంలోని వరిపైరుకు 'దోమ' తెగులు తగిలింది. ఈ తెగులువల్ల చేనులలో పైరు సుడులు, సుడులుగా పోయింది. ఈ తెగులు అరికించిన పైర్లను సస్యరక్షణ శాఖాధికారులు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ చావలి ప్రభాకర శాస్త్రి అధ్యర్యం క్రింద వెళ్ళి పరిశీలించి రయితులకు సలహాలనిచ్చారు. ఎకరమునకు మసూరు 25 పౌనుల బి హెచ్. సి 10 శాతం పొడి తెగులును అరికట్టవలసిందిగా రైతులకు హెచ్చరికలు చేశారు- విజయవాడలోని సస్యరక్షణ వ్యవసాయ శాఖాధికారి శ్రీ తురగా భాస్కరరావు ఈ ప్రాంతంలోని చేలు

తిరిగి కన్సర్వేటివ్ పార్టీకే ఘనవిజయం

బ్రిటిష్ జనరల్ ఎన్నికల ఫలితాల విశేషాలు

లండన్, అక్టోబర్ 9

నిన్న జరిగిన బ్రిటిష్ జనరల్ ఎన్నికల్లో తిరిగి కన్సర్వేటివ్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపు సాధించుకొన్నది- కన్సర్వేటివ్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ రష్యాతో జరుగనున్న శిఖరాగ్ర చర్చలకు బ్రిటన్ సాయిని యీ విజయం బలపరచగలదన్నాడు-

రాజకీయ పర్యవేక్షకులు యీ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ లేబర్ పార్టీ 1955 ఎన్నికల్లోకన్న 5లక్షల ఓట్లను 1951 ఎన్నికలలోకన్న 20 లక్షల ఓట్లనుకోల్పోయిందనిఅంచనావేశారు

ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీకి విదేశాంగ మంత్రిగా వ్యవహరించే అనూరిన్ బెవాన్ కొద్ది మెజార్టీతో గెలుపొందాడు ఈ ఎన్నికల్లో చాలమంది లేబరుపార్టీ అనుయాయులు ఓటింగే చేయలేదట లేబరుపార్టీ నాయకుడు హ్యూగైట్ స్కెల్ ఓటమినంగీకరిస్తూ ఇదిచాలని రాజకీయసకమైన పరిస్థితిలయినప్పటికీ ప్రజాభిమతంఅలాఉన్నందునతలఒగ్గినమయానికివేచిఉండగలమన్నాడు

కన్సర్వేటివుల విజయాన్ని అఖిలమిస్తూ ఎన్నికల ఫలితాల్ని చూడడానికి గుమిగూడుతున్న ప్రజలవల్ల లండన్ నగరంలో నేడు చాలచోట్ల రాకపోకలు నిలిచిపోయాయి.

ఈ ఎన్నికలందు లేబర్ పార్టీఓడిపోవాని నాయకుడు గైటుస్కెల్ మాత్రం మునుపటికన్న కొద్దిగా తక్కువ మెజార్టీతో గెలిచాడు.

అలాగే కొద్దిగా తగ్గుమెజార్టీతోనే విన్‌స్టన్ చర్చిల్ కూడా [కన్సర్వేటివ్] గెలిచాడు. అల్‌టాగ్రైట్ వింగ్ యూనియన్ పార్టీ నాయకుడు సర్ పరిశీలించి తగు సలహాలను రైతులకు ఇస్తున్నారు.

'మహాత్మ' వారపత్రిక జన్మ దినోత్సవం

డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారి అధ్యక్షతన 'మహాత్మా' వారపత్రిక జన్మదినోత్సవం గత 2 న ఇక్కడ జరిగింది. శ్రీ దోమా వెంకటస్వామి గుప్త ఈ సందర్భంలో తాము తెలిగించిన 'అంగద రాయభారము' పత్రిక సంపాదకులు శ్రీ కొవిరాని సూర్యప్రకాశ రావుగారికి అంకితము ఇచ్చారు.

ఆస్వాల్డ్ మోస్లే ఓడిపోయాడు.

కలోనియల్ ప్రజల స్వాతంత్ర్యానికి పోరాడే ఫెన్నల్ బాక్సే [లేబర్ పార్టీ] కొద్దిలో ఓటమి తప్పించుకోగలిగాడు [ఈతడు కలకత్తాలోజన్మించిన వ్యక్తి.

ప్రముఖ స్కాటిష్ బ్రాడ్‌కాస్టర్, పారిశ్రామిక నిపుణుడు అగుడేవిడ్ మరిస్ నాల్గోసారిగా మళ్లీ ఓడాడు-

కన్సర్వేటివ్ పార్టీ యీఎన్నికలలో ద్విగుణీకృతబలాన్ని సంపాదించుకోడంతో, ఈడెవ్ అవారోగ్యంవల్లరాజీనామా ఇచ్చినప్పుడు 1957లో ఎన్నికలను ఎదుర్కొకుండానే ప్రధానిగ మాక్మిలన్ యిప్పుడు ఆశేష ప్రజల మద్దతును పొంది శిఖరాగ్ర చర్చలకు సన్నద్ధుడుకాగలశక్తిసాధించుకున్నాడు

బ్రిటిష్ ప్రజలు సోషలిస్టు విధాన పరిశుద్ధత్వంపై మొగ్గడానికి ఇష్టపడడంలేదనీ వారిపై ఉక్కుపు, పైపన్, ఆఫ్రికా తదితర వైదేశిక సమస్యల ప్రభావం ఏమాత్రం లేదనీ యీ ఎన్నికలవల్ల తేలుతున్నది- మూడో పక్షంగాఉన్న లిబరల్స్ ఎక్కువ ఓట్లు పొందగలిగినా ఐదు సీట్లు మాత్రమే సంపాదించగలిగారు-

కన్సర్వేటివులు యీసారి కూడా గెలవడంతో లేబర్ పార్టీ గతంలో 8 ఏండ్లుగా, ఇకముందు 5 ఏండ్లు మొత్తం 18 సంవత్సరాలు అధికారానికి వచ్చే యోగంలేకుండాపోతుంది- లేబర్ పార్టీ గెలిస్తే కామన్వెల్తు వ్యవహారాల మంత్రి అవుతాడనుకొన్న ఆర్థర్ బాటంలే, పార్టీ ఉపాధ్యక్షుడు మికార్డోలు ఓడారు-

కన్సర్వేటివ్ పార్టీవారు లేబర్ పార్టీవారినుండి 29 స్థానాలు లిబరల్స్‌నుండి 1 స్థానం యీసారి గెలుచుకున్నారు-అలాగే లేబర్ పార్టీవారు ఆ స్థానాన్ని కన్సర్వేటివులనుండి గెలిచారు- లిబరల్స్ కన్సర్వేటివుల స్థానం ఒకటి పొందారు.

నిజాం ధర్మనిధి పనిచేస్తున్న పద్ధతి

దేవాదాయశాఖ డైరెక్టర్ విస్తృత పరిశీలన

హైదరాబాద్, అక్టో 9

రు- 5 కోట్ల 11 లక్షల నిజాం ధర్మనిధి విస్తృత పరిశీలనను దేవాదాయశాఖ డైరెక్టర్ రాజా బియంబక్‌లాల్ రెండురోజులక్రితం ప్రారంభించారు.

డైరెక్టర్ తన ఉద్యోగులతోబాటు కింగ్‌కోఠీవద్దగల ట్రస్టు కార్యాలయానికివెళ్ళి అది ఎలా పనిచేస్తున్నదీ చెప్పారు- డబ్బువెళ్లించే కార్యాలయం ఉన్నమంజిల్ దేగంహవేలీకి వెళ్లిచూశారు- ఈ ట్రస్టువలన ఎంతమంది విధవలు, విద్యార్థులకు ప్రయోజనం కల్గుతున్నదో విచారించారు.

డైరెక్టర్‌కు సహాయ పడటానికి ట్రస్టుకార్యదర్శి శ్రీ సి- బి- తారాపోరేవాలాకూడ ఉన్నారు-

ప్రముఖ ఆడిటర్లు ఆడిట్ చేసిన అకౌంట్లనుకూడ డైరెక్టరుపరిశీలించవచ్చునా అనే ప్రశ్న వచ్చింది-అయితే ఆడిటర్ నివేదికే ఖరారుకాదనిశారాపోరేవాలా అన్నారు. డైరెక్టర్ ఏ అకౌంటు పుస్తకమయినాచూడవచ్చునన్నారు- దసరా సెలవుల అనంతరం అకౌంటు పుస్తకాల పరిశీలన ప్రారంభమవుతుంది.

అల్యూమినంతో గాయాలకు కట్లు

మాస్కో, అక్టో 9

ఒక్కొక్కప్పుడు మామూలు వస్తువులలో ఆశ్చర్యకరమైన కొత్త లక్షణాలు కనిపిస్తాయి- అల్యూమినియమ్ విషయంలో కూడా అంతే. పరిశుద్ధ స్థితిలో అల్యూమినియమ్ క్రిములను చంపుతుంది. అందువల్ల అల్యూమినియమ్‌ను గాయాలకు కట్టుకట్టడానికి వుపయోగిస్తున్నారు. అది గాయాన్ని కప్పి కొత్త క్రిములు అందులో ప్రవేశించకుండా చేయడమే కాకుండా, అదివరకే గాయంలోవున్న క్రిములను నాశనం చేస్తుంది కూడా. అటువంటి బేండేజీలు ఒక సెల్యులాయిడ్ ఫిల్మ్‌పై 0.01 మి- మీ. మందాన ఒక అల్యూమినియమ్ పొరతోకూడి వుంటాయి. ఇది ఆధునిక వైద్యశాస్త్ర అవసరాలకు బాగా తగినట్టుగా వుంది. ఈ బేండేజి గాయానికి అంటుకోదు, బాధలేకుండా వాటినిమారుస్తూవుండవచ్చును. [టాస్]

కాచిగూడాలో చోరీ

హైదరాబాద్, అక్టో 9

గతరాత్రి కాచిగూడాలో రత్నం అనువాతనిఇంట దొంగలు ప్రవేశించి బంగారునగలు, మరో 3 వేల విలువగల ఇతరవస్తు సామగ్రి అపహరించారు. పోలీసుదర్యాప్తు సాగుతున్నది. ఇప్పటివరకూ అరెస్టులు జరుగలేదు.

శ్రీ కృష్ణదేవ రాయాంధ్ర భాషానిలయము[సుల్తాన్ బజార్]లో 12-10-59 సోమవారం సాయంత్రం 6-30 నుంచి ఉపన్యాస సభ జరుగును. ఉపన్యాసకులు: డా॥ బి రామరాజు జానపద గేయములగురించి ప్రసంగిస్తారు. శ్రీ కాసీ ధర్మారావు అధ్యక్షత వహిస్తారు.

7 వ వారము.

చందమామ ఫిలిమ్స్‌వారి

సిపాయి కూతురు

తా:- జమున, సూర్యకాంతం, నాగయ్య, గుమ్మడి, రాజనాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.

రీగల్

హైద్రాబాద్.

(పూర్ణా విడుగల)

వికారి సం॥ ఆశ్వయుజ శు॥ నవమి
రా 7-40 ఉపా సా 5-30
రా వ 9-28 మొ 11-3 వరకు
మహానవమి – చిత్తకార్తె
(శాలివాహన శకము: 18-7-1881)
1959 అక్టోబరు 10 శనివారము

ప్రేమ వ్యాప్తి

"సహానుభూతితో ప్రేమ కలిగియుండవలెనని శాసనమేదియు ప్రభుత్వము చేయజాలదు. ప్రభుత్వము ఒకచేయి;మనము(ప్రజలు) రెండవచేయి, ఒకచేయి శాసనము చేయుచుండగ రెండవచేయి సహానుభూతిని, ప్రేమను అభివృద్ధి నందించుచుండవలెను. ప్రభుత్వము చేతనైనంతవరకు చేయవలసినదే! అయితే ప్రజలుకూడ తమ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే "ప్రేమ" వ్యాప్తి నందగలదు."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 10

శనివారము

పురాతత్వ వస్తు పరిశోధన

భారత దేశచరిత్ర రచన యీ నాటికిని సమగ్రముగా జరుగలేదు. మనకు మనదేశ చరిత్రనుగూర్చి తెలిసినది చాల స్వల్పము. మనదేశ చరిత్ర రచనకు కావలసిన ఆధార సామగ్రి పూర్తిగా సేకరించుటజరుగలేదు. ఈ సామగ్రిని పూర్తిగా సేకరించినచో అనేకనూతన విషయాలను తెలుసుకొనుటకు అవకాశము లభించగలదు. మొహెంజోదారో, హరప్పా మొదలైన ప్రాంతాలలో తెలుసుకొనవలసినఅంశాలు ఇంకను యెన్నియో కలవని విజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. మనదేశములో పురాతత్వ వస్తు పరిశీలన అధికముగా జరుగవలసియున్నది. అది జరుగనంత వరకు, మన చరిత్ర రచన సంపూర్ణము కాజాలదు. ఈ పనికొరకు నిపుణులైన పరిశోధకుల అవసరము కలదు. ఇటువంటి నిపుణులకు తగు శిక్షణ నిచ్చుట కొరకు భారత ప్రభుత్వము యీ నెలలో ఒక పురాతత్వ పాఠశాలను, ఢిల్లీలో స్థాపించుటకు నిర్ణయించుట మిక్కిలి సంతోషకరమైన సంగతి.

మన దేశములో నిపుణులైన పురాతత్వపరిశోధకుల సంఖ్య చాల తక్కువగా నున్నది. ప్రాచీన దేవాలయాలు, కోటలు, గుహలు మొదలైన నిర్మాణములను బాగుచేయగల సమర్థుల సంఖ్య చాల తక్కువగానున్నది. కొన్ని సందర్భాలలో యెంత ప్రయత్నించి నప్పటికిని, యీ పని సాధ్యముకాని నిదర్శనాలు కలవని మేము వినినాము. శాసనాలను చక్కగా చదివి, అర్థము చెప్పగల నిపుణుల సంఖ్యగూడ చాలతక్కువగానున్నది. పురాతన శిథిలాలను త్రవ్వి, అందులోని విశేషాలను తెలుసుకొనగలవారి సంఖ్యగూడ తక్కువగానేయున్నది. అందుచేత, మూడురంగాలలోపనిచేయ గలిగిన సమర్థులు మనకు కావలసియున్నారు. వీరికి అవసరమైన శిక్షణ నిచ్చుటకు, యీపాఠశాల ఉపయోగ పడగలదని చెప్పవచ్చును.

మన దేశములో పురాతత్వ ప్రాధాన్యముగల వస్తువులను, ప్రాంతాలను కాపాడుటలో గడచిన శతాబ్దాలయందు స్థానికముగా చాల అశ్రద్ధ చూపబడినది. అనేక సందర్భాలలో ప్రజలు ఇటువంటి ప్రాంతాల ప్రాముఖ్యమును గమనించక వానిని దురుపయోగము గావించిన నిదర్శనాలు గోచరించుచున్నవి. తెలంగాణములో కొన్ని ప్రాంతాలకు వెళ్ళినప్పుడు, ఇటువంటి ప్రదేశాలను పశువుల కొట్టాలుగా ఉపయోగించిన నిదర్శనాలు మాకు కనుపించినవి. శాసనాల బండలను భూమిలో పాతిపెట్టుటయో, లేక గృహాల నిర్మాణము కొరకు ఉపయోగించుటయో జరిగిన నిదర్శనాలు కలవని మాకు విజ్ఞుల వలన తెలిసినది. అందుచేత ఇటువంటి దురుపయోగమునుండి యీ పురాతత్వ వస్తువులను, ప్రదేశాలను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతయోకలదు.

పురాతత్వ ప్రాధాన్యముగల ప్రదేశాలను కాపాడుటలో ప్రభుత్వము శ్రద్ధదీసికొనుచున్న మాట సత్యమే. కాని యీ శ్రద్ధ కొన్ని ముఖ్య ప్రాంతాలకు మాత్రమే పరిమితమైయున్నది. విస్మరింపబడిన ప్రదేశాలు, స్థానిక చరిత్ర ప్రాధాన్యము గలిగిన ప్రదేశాలు యెన్నియో కలవు. వీని విషయమైకూడ తగు శ్రద్ధ తీసికొనుట మిక్కిలి అవసరము. ఇందుకొరకు స్థానిక ప్రజల సహకారము అత్యంత ఆవశ్యకము. ఈ సహకారమును పొందుటకుగూడ కొంత ప్రబోధము, ప్రచారము జరుగవలసియుండును. కొన్ని సందర్భాలలో స్థానికమైన పురాతత్వ వస్తు ప్రదర్శనశాలలను నెలకొల్పుట సముచితముగానుండగలదు. తెలంగాణములో ఆలంపురమునందొక ప్రదర్శనశాల కలదు. ఇటువంటి ప్రదర్శన శాలలను ఇతర ప్రాంతాలలోగూడ నెలకొల్పుటకు అవకాశము కలదు. మొత్తముమీద మన చరిత్ర రచనకు ఆధార సామగ్రియైన పురాతత్వ వస్తు సముదాయమును కాపాడి, పరిశోధించవలసిన ఆవశ్యకత కలదు.

రోడ్డురవాణా సర్వీసు పునర్వ్యవస్థీకరణకు చర్యలు

రాష్ట్ర రవాణాశాఖ కమీషనర్ల మహాసభ సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ల, కంట్రోలర్ల సమావేశం రవాణా పాలక వ్యవస్థకు సంబంధించి, లైసెన్సింగు పద్ధతులకు సంబంధించి అనేక మార్పులు సిఫార్సుచేసిన తర్వాత యిక్కడ ఆఖరయింది కేంద్రరవాణా కమ్యూనికేషన్‌ల మంత్రిత్వ శాఖలో స్టేటుమంత్రి, శ్రీ రాజ్ బహదూర్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవము జరిపారు. భారత ప్రభుత్వ రవాణా శాఖ కార్యదర్శి శ్రీ ఆర్- ఎల్. గుప్తా అధ్యక్షత వహించారు. రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ రవాణా పాలక వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణపై నా దేశంలో రోడ్డు రవాణా విస్తరణ పైనా మసానీ సంఘం నివేదికను సమీక్షించి యీ సిఫార్సులు చేశారు. మసానీ సంఘం నివేదికపై నిర్ణయాలు చేసే ముందు యీ సమావేశం అభిప్రాయాలను ప్రభుత్వం పరిశీలిస్తారు.

ఈ నివేదికను గురించేగాక, రోడ్డు రవాణా అభివృద్ధికి సంబంధించిన అనేక యితర విషయాలను గురించి కూడా యీ సమావేశం చర్చించింది.

మసానీ సంఘం సిఫార్సులను వివిధ తరగతులుగా విభజించారు. పాలక పునర్వ్యవస్థీకరణపై వచ్చిన సిఫార్సులను చర్చిస్తూ రోడ్డు రవాణా వ్యవస్థ రోడ్డునిర్మాణ వ్యవస్థల మధ్య పన్ని హిత సమన్వయంవుండడం అవసరమే నన్న మసానీ సంఘం అభిప్రాయాన్ని బలపరిచారు. ఈ సమన్వయాన్ని సాధించడానికి ఉత్తమమార్గం మసానీ సంఘం సిఫార్సు చేసినట్లు ఒక మంత్రిని నియమించడం అని యీ సమావేశపు అభిప్రాయం.

ప్రభుత్వ రవాణా సంస్థ

ప్రభుత్వ రవాణా వ్యవస్థల నిర్మాణంపై మసానీ సంఘం చేసిన సిఫార్సును సూత్రప్రాయంగా ఆమోదించారు- న్యాయమూర్తిగా అనుభవంగల ఉద్యోగిని అధ్యక్షులు గానూ, మరోయిద్దరు అధికారులు, యిద్దరు అనధికారులూ సభ్యులుగానూ ప్రభుత్వ రవాణా సంస్థను ఏర్పాటు చేయాలని యీ సంఘం సిఫార్సు చేసింది. దీనికి మామూలుగా రవాణాశాఖ కమిషనరు అధ్యక్షులుగా వుండాలి. అనధికార సభ్యుల వాణిజ్య మండలి, వ్యాపార సంఘాలూ వంటి సంస్థల ప్రతినిధులు యి వుండాలి- ఈ సిఫార్సును సూత్రప్రాయంగా ఆమోదిస్తూ,తప్పక అవసరమయిన సందర్భంలో యీ సభ్యత్వాన్ని ఏడువరకూ పెంచవచ్చునని యీ సమావేశం అభిప్రాయ పడింది-

ఈ సంఘం సూచించిన పాలక పథకానికి అనుభవజ్ఞులయిన ఉద్యోగితో కూడిన ఏకసభ్య రవాణావ్యవస్థ తగినదన్న మసానీ సంఘం సిఫార్సును ఈ సమావేశం ధ్రువపరిచింది.

తీర్పుసంఘాలు

జిల్లా, సెషన్స్‌జడ్జిహోదాకు తగ్గని పూర్తికాలిక న్యాయశాఖోద్యోగితో కూడిన ప్రభుత్వ రవాణా తీర్పు సంఘం అప్పీళ్ళనూ, పిటిషన్‌లనూ విచారించాలనీ, రెండో అప్పీలుకు అవకాశముండరాదనీ మసానీ సంఘం సిఫార్సు చేసింది.

న్యాయమూర్తిగా అనుభవమున్న ఉద్యోగితో ప్రతి రాష్ట్రంలోనూ ఏక సభ్య రవాణా అప్పీల్లతీర్పుసంఘాన్ని నియమించడం ఆదర్శమనీ, అలా ఏకసభ్య సంఘాలను నియమించ వీలులేనప్పుడు ముగ్గురు సభ్యులకు మించకుండా తీర్పు సంఘాన్ని నియమించ వచ్చుననీ యీ సమావేశం అంగీకరించింది.

ప్రతి రాష్ట్రంలోనూ రవాణా పలహా సంఘాలను నియమించాలన్న మసానీ సంఘం సిఫార్సును ధ్రువపరిచారు

భారత ప్రభుత్వ రవాణా శాఖలో రోడ్డు రవాణా విభాగాన్ని పటిష్టం చేయడం అవసరమన్న మసానీ సంఘం సిఫార్సును యీ సమావేశం అంగీకరించింది-

లైసెన్సింగ్ విధానం

నిజాయతీ వాడకం దార్లకూ ఎట్టి నిర్బంధాలు లేకుండా ప్రైవేటు కాంట్రాక్టర్ పెర్మిట్లివ్వాలనీ దరఖాస్తుదారు కోరిన ప్రకారం ఆ పర్మిట్లు ఒకరాష్ట్రములోగానీ, చాలా రాష్ట్రాలలోగానీ వర్తించేటట్లు యివ్వాలనీ మసానీ సంఘం చేసిన సిఫార్సును యీ సమావేశం అంగీకరించారు.

సర్వతో ముఖాభివృద్ధిని సాధించేందుకు రాష్ట్రాలలో ప్రతి ప్రాంతానికీ రేటాయింపు లభించే మరకుపై పర్మిట్లను స్వేచ్ఛగానూ నిర్బంధంగానూ మంజూరు చేయవచ్చునని మసానీ సంఘం సిఫార్సుచేసింది.

ప్రయాణ సౌకర్యాలు పెంపొందించేవరకూ అంటే బండ్లకు యితోధికంగా పర్మిట్లు మంజూరుచేస్తూ వుండాలనీ, బాగా పనిచేస్తున్న పర్మిటుదారులకు వారి పర్మిట్లను పునరుద్ధరిస్తారన్న హామీ వుండాలనీ కూడా యీ సమావేశం అంగీకరించింది.

అంతర్రాష్ట్రీయ మోటారు సర్వీసులకు పర్మిట్లు యిచ్చే అధికారం మోటారుబండ్ల చట్టంక్రింద ఇప్పుడే అంతర్రాష్ట్రీయ రవాణా వ్యవస్థకు వుందనీ, ఏ సందర్భంలో అయినా, యీ సంస్థకృషి విఫలమయితే ఆ అధికారాన్ని చేలాయించవచ్చుననీ యీ సమావేశం అభిప్రాయం.

వినోద యాత్రలకు సర్వీసు

ఏకోన్ముఖ పన్నుల విధానసూత్రం అమలులోకి వచ్చేవరకూ, మోటారు బళ్ళచట్టం 63[6] సెక్షనుక్రింద పర్మిట్లు పొందిన అన్నిశకటాలూ మన రాష్ట్రాలలో పన్ను చెల్లిస్తే ఆ పైన పన్ను చెల్లించనక్కర లేదనీ అన్ని రాష్ట్రాలూ తమ నియమావళిలో పేర్కొనాలనీ మసానీ సంఘం చేసిన సిఫార్సును వీరంగీకరించారు.

ట్రక్కు ట్రైలర్ల కాలూకు ట్రైలరు పైవేసే పన్ను ట్రక్కుపై వేసే పన్నులో సగానికి మించరాదని యీ సంఘం అంగీకరించింది.

తొండంగి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

కాంగ్రెసు ఘనవిజయం

తొండంగి, అక్టో 9

తునికాలూకా "తొండంగి" పంచాయతీబోర్డు ప్రసిడెంటు ఎన్నిక, తి- 80-9-59 తేదీని జరిగింది- మాజీ ఉపాధ్యక్షులైన శ్రీ పైడిపల్లి సీతారాం అభ్యర్థి శ్రీ మేరుగుదిట్టబ్బాయిని ప్రసిడెంటుగా అధిక మెజారిటీతో ఎన్నుకోవడమైనది-

దానయపేట సీట్లు3 ఒంటిమామిడి సీట్లు 2, కోదాడ సీట్లు 2, తొండంగి గ్రామం రిజర్వుడుసీటుతోసహా 8, అడమెంబరు 1. మొత్తం10 "తొండంగి" పంచాయతీ సీట్లు- యనమలశామన్నగారిని స్వతంత్రులుగా ఎన్నుకోవడమైనది-

మాజీ ప్రసిడెంటు శ్రీ దామెర కృష్ణారావు తరపున శ్రీయుతులు పేకేటి దొరయ్య, యనమల అప్పారావు గార్లు పోటీచేసిరి- మాజీ వైస్ ప్రసిడెంటు శ్రీ పైడిపల్లి సీతారాం తరపున హరిజన అభ్యర్థి శ్రీ మూర్తి అప్పారావు, శ్రీ మట్ల వెంకన్న పోటీ చేసిరి— ఉభయులమధ్య తీవ్రమైన పోటీ జరిగింది-

తొండంగి పంచాయతీ భవితవ్యతను ఆలోచించి, కాంగ్రెసు నాయకులైన శ్రీయుతులు యనమలవసంతు వెంకూరి రామచంద్రుడు, అరిగెల చిన్నదొర, పైడిపల్లి వెంకటావు, నల్లజర్ల కామేశ్వరరావు, మడదా నాగపూరు గార్లు ఉభయ పక్షీయుల పోటీ తీవ్రతను అత్యంతతో నిరీక్షించి, కాంగ్రెసు విజయాన్ని అకాంక్షించిరి 180 ఓట్ల మెజారిటీతో సీతారాంగారి పార్టీ ఘన విజయాన్ని సాధించింది-

పైడిపల్లి సీతారాంగారి ప్రజాసేవ హరిజనోద్ధరణ, ఔదార్యము, శాంతసౌజన్యములను, పల్లెపల్లెం ప్రజానీకం వేనోళ్ళ మరింతగా కీర్తిస్తూ. వారికి సంపూర్ణ ఆయురారోగ్యములను భగవంతుడు ప్రసాదించుగాత యని వంర్థించిరి-

సంగారెడ్డి తాలూకా గ్రామాలలో భూమిశిస్తు బకాయిల వసూళ్ళు

కొంత సమయం యివ్వాలని అధికార్లకు ఎం.ఎల్.ఏ.ల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 9

మెదక్ జిల్లా సంగారెడ్డి నియోజక వర్గంలోని రుద్రారం, కల్వకుంట, కుల్బూరు, వసలాది, లక్డారం ఆరుట్ల మున్నగు గ్రామాలలో సుమారు 2 వేలమంది హరిజనులు, తదితర వెనుకబడిన తరగతుల రైతులు గత 70 సంవత్సరాల నుండి బకాయపడిన శిస్తును, తవాన్లను రెవిన్యూ ఉద్యోగులు యిప్పుడే వసూలు చేయగోరి వారి ఎడ్లు, బర్రెలను జప్తుచేస్తున్నారని శ్రీ కె- అంతయ్య, ఎం-ఎల్-ఏ- [కాం] ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు-

ఇంకా పంటలు రాలేదనీ, ఇప్పుడే బీదరైతుల్ని యిలా బాధించడం తగదనీ పేర్కొంటూ ఆ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కృష్ణమూచారి [జనరల్], శ్రీ అంతయ్య [రిజర్వుడు] అధికారులకు విన్నవించుకొన్నారు- మెదక్ జిల్లా కలక్టర్ యీ విషయంలో తానేమి సహాయం చేయలేనన్నారట- రైతులు చాల బాధలకు గురి అవుతున్నారు గనుక బకాయిల చెల్లింపుకు సమయం యివ్వాలని రెవిన్యూ మంత్రికి కూడ వారొక మెమోరాండమును సమర్పిస్తున్నారు-

.....

కేరళలో 3 పార్టీల ఎన్నికల ప్రణాళికలు

ప్రత్యేకంగా ఉన్నా, దాదాపు ఒకే విధంగా ఉన్నవైనం

ఎర్నాకులం, అక్టో 9

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, ముస్లింలీగ్ ఎన్నికల ప్రణాళికలలో ముఖ్యాంశాలపై మూడు పార్టీల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో ఒప్పందం కుదిరింది-

ప్రతి పార్టీకి ప్రత్యేకమైన ఎన్నికల ప్రణాళిక ఉంటుంది- అయితే అవి యించుమించు ఒకే విధముగా ఉన్నాయి.

అంతిమ ప్రణాళికను యింకా సంప్రతింపులు జరిపిన తరువాత నిర్ణయిస్తారు—

తిండిగింజల ప్రభుత్వవ్యాపారం

ఆహారసమస్యకు చక్కని పరిష్కారమార్గమని శ్రీ మెహతాబ్

కటక్, అక్టో 9

తిండిగింజల ప్రభుత్వ వ్యాపారం రాష్ట్రాల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు, భారతదేశ ఆహార సమస్యా పరిష్కారానికి ఉత్తమమార్గమని ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణమెహతాబ్ నిన్న విలేఖరుల గోష్ఠిలో చెప్పారు-

ఒరిస్సా-బెంగాల్ సంయుక్త ఆహార మండలం ఏర్పాటుగురించి యింకా చర్చలుజరుగుతున్నవన్నారు

చైనా-ఇండియాల మైత్రి పెంపొందాలి

రాష్ట్రపతి సందేశానికి జవాబిస్తూ చైనా ప్రభుత అధ్యక్షుడు లియు షావోచి ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టో 9

చైనా దశమవార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పంపిన సందేశానికి జవాబుగా చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లియు షావోచి దగ్గరనుండి ఈక్రింది లేఖ వచ్చింది:

"మీ సందేశానికి మీకు, మీద్వారా భారత ప్రజలకు చైనాప్రజల కృతజ్ఞతల్ని తెలియజేస్తున్నాను,

"చైనా, భారత దేశాల ప్రజల మధ్యగల ప్రగాఢమైత్రి రోజురోజుకూ ఇంకా అభివృద్ధి చెందుగాక. భారత దేశం సౌభాగ్యవంతం కావాలనీ, భారత ప్రజలకు సుఖం ఉండాలనీ, మీకు మంచి ఆరోగ్యం ఉండాలనీ, ఆశిస్తున్నాను".

ఆబ్కారీ కంట్రాక్టర్ల ఉద్యోగుల యిబ్బందులు

తొలగించబడాలని శ్రీ మత్తమయ్య అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 9

ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ కంట్రాక్టర్ల ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. ముత్తమయ్య ఒక ప్రకటనలో ఉభయ నగరాలలోని ఆబ్కారీ కంట్రాక్టర్లు పనివారిపట్ల శోచనీయమైన వైఖరిని అవలంబిస్తున్నారని పేర్కొన్నారు-

ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి కోరికపై కంట్రాక్టర్లు రెవిన్యూ బోర్డు ఎక్సయిజు జాయింట్ కెక్రటరీ సమక్షములో సంయుక్త సమావేశములో పాల్గొన్నా వారి కలసిరాని వైఖరి వలనచర్చలు విఫలమైనాయని ఆయన పేర్కొన్నారు- పాస్ మరియు ఎస్టాబ్లిష్‌మెంటు చట్టాన్ని అతిక్రమించినందుకు శ్రీ శాయన్న గౌడ్ ప్రభృతి కంట్రాక్టర్లకు న్యాయస్థానాలు శిక్షలు విధించినవి- అయినా కంట్రాక్టర్ల వైఖరిలో మార్పురాలేదు- ఇప్పటికైనా వారు తమ బాధ్యతల్ని గుర్తెరిగి కార్మికులకు న్యాయం చేయాలి—

నేపాల్ గ్రామీణ సంక్షేమ పథకాలకై ఇండియా సాయం

ఖాట్మాండు, అక్టో 9

నేపాల్‌లో గ్రామీణ సంక్షేమ పథకాలకై ఆర్థిక సహాయం చేసేందుకు భారత ప్రభుత్వంతో నిన్న నేపాల్ ప్రభుత్వం ఒక ఒప్పందం కుదుర్చుకుంది— దీని ప్రకారం ఇండియా నేపాల్‌కు 1961 లోగా 30 లక్షలు ఇస్తుంది-

శాస్త్రవిజ్ఞానం

నీటిమీద ప్రతిబింబించే సూర్యకిరణాలనుంచి వేడిమి ఉత్పత్తి

భవిష్యత్తులో విద్యుచ్ఛక్తి యంత్రాల ఆవిరి జెనరేటర్లకు వేడిని నిచ్చే అద్దాలుగా సూర్యకిరణాలతో తళతళ మెరిసే నీటి గుంటలు ఉపయోగపడవచ్చును ఈ విషయంలో ఇటీవల న్యూయార్కు నగరంలో రెండు రోజులపాటు జరిగిన సౌరశక్తి గోష్ఠిలో పాల్గొన్న శాస్త్రవేత్తలకు ఇంజనీర్లకు తెలియజేయటమైంది నీటి గుంటలలో నిల్వఅయిన సూర్యరశ్మి జెనరేటర్లను నడుపగలదు అని వీరన్నారు-

ఇజ్రేల్ సోలార్ ఎనర్జీ లేబరేటరీకి చెందిన డా॥ హారీటాబర్ ఇటీవలజరిపిన కొన్ని ప్రయోగాలను గురించి చెప్పారు. ఒక చదరపుమైలు వైశాల్యానికి కొంచెం లోపుగాఉన్న ఒక తటాకం ప్రతి అయిదువేల గంటలకు పదివేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి జనింపచేయగల సూర్యరశ్మిని కూడబెట్టగలదని ఆయన చెప్పారు. ఈ ప్రయోగాలకు ఉపయోగించే చెరువుల అడుగుభాగాలు నల్లగా ఉండాలి. వాటిలోని మంచినీటిమీద మందపాటి ఉప్పునీటి పొరలు ఉండాలి. అప్పుడే అందులోని నీరు సంతరించుకున్న సూర్యరశ్మి అందులోనే నిల్వఉండగలదు-

గుండె జబ్బుకు కొత్త చికిత్స

గుండెజబ్బు కలవారు హెచ్చు కాలం జీవించటానికి ఒక నూతన చికిత్సా విధానం కనుగొన్నట్లు దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఆలివర్ కుజ్మా తెలిపాడు. హార్మోన్ ఎస్ట్రోజిన్ ను నిత్యమూ కొద్ది ప్రమాణంలో సేవించటమే ఈ వైద్యం. ఈ హార్మోన్ ఎస్ట్రోజిన్‌ను ముఖ్యంగా యోని గ్రంథులతో తయారుచేస్తారు. కొన్ని వందల మంది గుండెజబ్బు రోగులకుఈ వైద్యం చేసిన మూడేళ్ళకు ఈ చికిత్స పొందని రోగులలోకంటే వీరి మరణాలసంఖ్య మూడింట రెండువంతులు తగ్గింది.

మధుమేహానికి కొత్తమందు

మధుమేహవు రోగులు అనేక మందికి సంతృప్తికరంగా గుణమిచ్చిన 'ఫెన్‌ఫార్మిన్' అనే కొత్త మందు గురించి అమెరికన్ వైద్య పరిశోధకులు తెలిపారు. అమెరికాలో 1708 మంది పిల్లలకు పెద్దవాళ్లకు ఈ కొత్త మందుతో చికిత్సచేయగా ఇందులో నూరింట 70 మందికి మంచి గుణమిచ్చిందని తెలిపారు. ఈ వ్యాధి స్వల్పంగా కలవారిలో ఈ మందు ఇన్సులిన్‌కుప్రత్యామ్నాయంగాబాగా పనికి వచ్చింది-

ప్రస్తుత విద్యాభివృద్ధి కార్యక్రమం మన అవసరాల్ని తీర్చలేదు

నేటి విద్యావిధానాన్ని సంస్కరించడానికి పూనుకోవాలని రాష్ట్రపతి ఉద్బోధ

అలహాబాద్, అక్టో 9

దేశములోని ప్రస్తుత విద్యావిధానాన్ని సంస్కరించి, పునరుద్ధరించడము అత్యవసరమని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ మహేవావద్ద హిందీ విద్యాపీఠం వారి గ్రామోద్యోగ శిక్షణ పాఠశాల భవనానికి శంకుస్థాపనం కావిస్తూ అన్నారు-

గత 50 సంవత్సరాలలో అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలూ నెలకొల్పబడినవనీ, ఫలితంగా విద్యావంతుల సంఖ్య బాగా పెరిగిపోతున్నదనీ అన్నారు. కాని యీ యువకులు కళాశాలల నుండి బయటికివచ్చి నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు- వారికి పనిలేకపోవడమో, పనికి వారు పనికిరాకపోవడమో జరుగుతున్నది- ప్రస్తుత విద్యాభివృద్ధి కార్యక్రమం మన అవసరాల్ని తీర్చలేదు. పరిమైన విశ్వవిద్యాలయ విద్యను పొందడానికి నేడు గ్రామోద్యోగ పాఠశాలను ప్రారంభిస్తున్నారు-

యువకులు సమాజానికి బాగాపనికి వచ్చేటట్లుచేసేదే నిజమైన విద్య అన్నారు. విద్యావంతులు వ్యవసాయం, వడ్రంగి, కమ్మరి పనులు చేయడానికి సిగ్గుపడరాదు-

మహాత్మాగాంధీ బేసిక్ విద్యను ప్రవేశపెట్టడానికి మనదేశ చారిత్రక పరిస్థితే కారణం- ప్రస్తుత విద్యా విధానంవలన విద్యాభ్యాసం ఖర్చులు పెరుగుతున్నవి.

గ్రామీణ ప్రజల జీవన స్థాయిని పెంపొందించడమే మన విద్యాలక్ష్యం కావాలి. దీనికై మన పరిపాలనా విధానంలోనే మార్పురావాలి.

భారీ పరిశ్రమల్ని నెలకొల్పి దేశాన్ని పారిశ్రామికం చేసినంత మాత్రాన నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదనీ, దేశం పురోగమించదనీ శ్రీ నెహ్రూ అన్నారు. గ్రామ పరిశ్రమల్ని అభివృద్ధి పరచటమే నిరుద్యోగ నిర్మూలనకు మార్గమన్నారు-

ఒకప్పుడు గ్రామంలోని ప్రతివ్యక్తీ నిత్యావసర వస్తువుల్ని ఉత్పత్తిచేసేవాడనీ యిప్పుడు వాటి కొరకు నగరాలపై ఆధారపడటం జరుగుతున్నదనీ ఆయనన్నారు. అందువలన గ్రామ వాతావరణాన్ని పునరుద్ధరించాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

పోతరలంక గ్రామం మార్పిడి

హైద్రాబాద్, అక్టో 9

కృష్ణాజిల్లా, దివి తాలూకాలోని పోతరలంక గ్రామాన్ని లోగడ ఉత్తర్వు చేసినట్లుగా తెనాలి తాలూకాకు గాక గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాకుమార్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది- ఈ మార్పిడి తక్షణమే అమల్లోకి వస్తుంది-

చలనచిత్ర ప్రదర్శనలు

సమాచార పౌరసంబంధములశాఖ 1959 సెప్టెంబరు నెలలో హైద్రాబాదు, సికింద్రాబాదు జంట నగరాల పౌరుల ప్రయోజనార్థం ప్రణాళిక సమాజాభివృద్ధి కార్యక్రమాలకుసంబంధించిన చలనచిత్రాలను 21 పర్యాయాలు ప్రదర్శించింది- ఈ ప్రదర్శనలనుమూడు 14 620 మందివ్యక్తులు తిలకించారు.

బేతవోలు గ్రామం

నల్గొండజిల్లా సూర్యాపేట తాలూకాలోని బేతవోలు గ్రామాన్ని పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆ తాలూకానుంచి విడదీసి అదే జిల్లాలోని హుజూరునగర్ తాలూకాలో చేర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఈ ఉత్తర్వు తక్షణమే అమల్లోకి వస్తుంది.

తిరుపతి యూనివర్సిటీపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శ

కాంగ్రెసు శాసనసభ్యుల నామినేషన్ పత్రాలు దాఖలుచేసే హక్కు నిరాకరించబడినందుకు

హైదరాబాద్, అక్టో 9

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేటుకు తనపార్టీవారు నామినేషన్ పత్రాల్ని దాఖలు చేసేహక్కు నిరాకరించబడటం పట్ల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి [కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు] నిన్న తన నిరసనను తెలిపారు.

నామినేషన్లు దాఖలు చేయడానికి సెప్టెంబర్ 21ఆఖరుతేదీఅని విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించారనీ, ఆవిషయం అదేరోజున ప్రభుత్వ గెజిట్‌లో ప్రకటించబడిందనీ

రేడియో కార్యక్రమము

హైదరాబాద్ - ఎ

ఆదివారం, అక్టోబర్ 11

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ (ఎ.ఠ) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: నవగ్రహ కీర్తనలు. 7-00 తె-వా. 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమము, 7-30 రాగలహరి 7-45 సంగీత శిక్షణ (విజయవాడనుండిరిలే) 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 టైమ్ హు స్పేన్: సారంగి, 8-45 పిల్లలకు కొత్త ఉర్దూ పాటలు, 9-00 పిల్లల కార్యక్రమము [ఉర్దూ], 9-30 పత్రికా సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ [రి], 1-00 రంగవల్లి, 1-30 కర్పూర మంజరి నాటిక [విజయవాడ నుండి రిలే], 1-50 తె-వా. 2-00 ఎం.వి. సంపత్‌కుమార్: భజన్, గీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం చిన్న పిల్లల కార్యక్రమం, 3-00 రాధాకృష్ణ నాటిక [మద్రాసునుండి రిలే], 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా. 7-15 కన్నడ లోగిత లకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ [రి], 8-30 నేటిసమస్యలు, 8-40 ఎం.వి. సంపత్కుమార్: భజన్, గీత్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కర్ణాటక సంగీత కచేరి డి-కె- పట్టమ్మాళ్. 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ముత్తులక్ష్మి మాధవన్, 9 30 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ: 12-30 హైదరాబాద్ ఎవలె 2-10 శాస్త్రీయ సంగీతము [రి] 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ముత్తులక్ష్మి మాధవన్, 8-00 హైద

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం

ముఖ్యమంత్రి హర్షప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 9

రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసువాదుల విజయం కాంగ్రెసు వాదిగా తనకు చాల సంతోషం కలిగించినదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలు, ఆంధ్రలోని మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపట్ల ముఖ్యమంత్రి తన సంతృప్తిని ప్రకటించారు.

మొత్తం సీట్లలో 80 నుండి 90 శాతం కాంగ్రెసు వాదులకే వచ్చినవని, కొట్టిపాటి సంఘటనలుమాత్రమే జరిగినవనీ ఆయనన్నారు.

రాత్రి ఎ వలె, 9 15 లలిత్ సంగీత్ [రి], 9-30 హైదరాబాద్ ఎ వలె. 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ: 6-30 సుభోదయం 6-40 భక్తిరంజని [హైదరాబాద్ నుండిరిలే], 7-00 తె-వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమము. 7-30 ఎ-బి-ఆర్ - వాద్యబృందము, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ (ఎ-రి) 1-00 నందుల శ్రీ రామమూర్తి, 1-30 కర్పూరమంజరి "అమరేంద్ర" 1-50 తె-వా, 2-00 సంగీత కచేరి (ఎ-రి), 3-00 రాధాకృష్ణ నాటిక [మద్రాసునుండిరిలే], 4-00 ప్రసార సమాప్తి-

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి, 7-40 లలిత సంగీతం: టి.పూర్ణచంద్రరావు, 8-00 నందుల శ్రీరామమూర్తి, 8-30 [ఢిల్లీ నుండి రిలే], 8-45 ఎం-ఎల్-వసంత కుమారి [రి], 9 00 అం-వా, 9-15 లలిత సంగీతం: టి.పూర్ణచంద్రరావు, 9-30 సంగీత కచేరి, 10-00 భక్తిరంజని. 10 30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి-

హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో సాన యంత్రాలతయారీ

ఇటలీ కంపెనీతో సాంకేతిక సహకార ఒడంబడిక

బెంగుళూరు, అక్టో 9

హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో వర్తుల స్తంభాకారం గల సాన యంత్రాల ఉత్పత్తి త్వరలోనే ప్రారంభం అవుతుంది. ఇటలీ కంపెనీ మెస్సర్సు అలివెట్టీ కాలూకు యంత్రపరికరాల విభాగం మెస్సర్స్ ఆఫినినా మెకానికా అలివెట్టీకీ హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారానికీ మధ్య యీ ఉదయం ఇక్కడ 7 ఏళ్ళపాటు పర్తించే సాంకేతిక సహకార ఒప్పందం ఒకటి కుదిరింది.

మెస్సర్స్ అలివెట్టీ వాణిజ్య డైరెక్టరు శ్రీ ఇ. సాకర్డోట్ యీ వారములో బెంగుళూరు వచ్చారు. ఆయన ఇటలీ కంపెనీకి ప్రాతినిధ్యం వహించారు. యంత్ర పరికరాల ఫ్యాక్టరీ మేనేజింగు డైరెక్టరు శ్రీ ఎమ్. మాధుల్లా ఫ్యాక్టరీ తరఫున సంతకం చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో లైసెన్సుతో వర్తుల స్తంభాకారంగల 2 క్షేనమూవాల సాన యంత్రాలను [16 రకాలు] ఉత్పత్తి చేయడానికి వీలు అవుతుంది. హిందుస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీకి ఈ యంత్రాలను ఇండియా, బర్మా, సింహళం, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, నేపాలు, థాయ్‌లాండ్, లావోస్‌లలో అమ్ముకోడానికి సంపూర్ణాధికారంఉంటుంది

గత మూడేళ్ళలో హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ కుదుర్చుకున్న సాంకేతిక సహకార ఒడంబడికలలో ఇది వాల్గవది. ఈ ఒప్పందం కుదరడంతో, ఇదివరకు ఉత్పత్తి చేస్తున్న 74 రకాలకు తోడు మరో 16 రకాల యంత్ర పరికరాలను యీ కర్మాగారం దేశానికి సరఫరా చేయగల్గుతుంది. సున్నితమైన లేథ్‌లు, మిల్లింగు యంత్రాలు, రేడియలు డ్రిల్లులు ఇదివరకే తయారు అవుతున్నాయి.

విదేశాల నుంచి దిగుమతి చేసిన సాన యంత్రాలు స్వదేశంలో ఎంతకు అమ్ముతాయో అంతకంటే చాలా తక్కువ వెలకే హిందుస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో యీ యంత్రాలుతయారు అవుతాయిఒడంబడిక నిబంధనలనుఅనుసరించి, ఇటలీకంపెనీ, సైంట్ బెర్నాడ్ డి ఇవరీలోని తమ శాఖానాలో హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగారానికి చెందిన 5 గురు ఉద్యోగులకు తర్ఫీదు ఇస్తుంది. ఉత్పత్తి త్వరలో ప్రారంభించడానికి వీలుగా, మెస్సర్స్ ఆఫినినా అలివెట్టీ కాలూకు ఇద్దరు సాంకేతిక నిపుణులు బెంగుళూరులోని హిందుస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో కొంతకాలంపాటు ఉండి తోడ్పడతారు.

మనరూపాయి విలువ ఉన్నతస్థాయిలో ఉంది

ధరల పెరుగుదల ప్రపంచమంతా ఉందని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, అక్టో 9

ప్రపంచంలోని యితర వాణిజ్యములతో పోల్చిచూస్తే భారత రూపాయి విలువ "చాల ఎక్కువ స్థాయి"లోనే ఉంచబడిందని నెహ్రూ నిన్నటి విలేఖరులగోష్ఠిలో అన్నారు.

తిండిగింజలు, తదితరవస్తువులధరల పెరుగుదల, అభివృద్ధి ప్రణాళికల అమలులో ప్రభుత్వ లోటుబడ్జెటు పద్ధతిపై ప్రశ్నించగా ప్రపంచమంతా ధరల పెరుగుదల ఉందన్నారు- ఇంకాచాలా యితర దేశాలలో కంటే ఐ హు శాభారతదేశములోనే ధరలు అంతగా పెరగలేదేమో? పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థలో ధరలు పెరగడం తప్పనివరి అని శ్రీ నెహ్రూ అన్నారు- కొంత వరకూ అది మంచిదే, కాని పరిమితిని మించి జరిగితే ఇబ్బందివస్తుంది- తిండిగింజలధరల విషయమై మనం ఎక్కువ ఆందోళన చెందుతున్నామనీ, ఆ ధరల్ని సాధ్యమయినంత త్వరగా అదుపులో ఉంచగోరుతున్నామనీ నెహ్రూ అన్నారు.

పెద్దపత్రికలపై విమర్శ

మన పెద్ద వార్తాపత్రికలు ప్రజా ప్రయోజనంకంటే ప్రయివేటు రంగం ప్రయోజనానికే యెక్కువ సుముఖత్వం కనబర్చుతాయనీ ప్రభుత్వ పరిశ్రమల్ని గాక ప్రయివేటుపరిశ్రమల్ని సమర్థిస్తాయని నెహ్రూవిమర్శించారు-

భారతదేశములోని పత్రికలే గాక మొత్తం ప్రపంచంలోని పెద్ద పత్రికల దృక్పథమే అలా ఉన్నదని, నెహ్రూ అన్నారు- ఇతర పరిశ్రమలకు వలెనే పెద్దపత్రికలు యింకా అభివృద్ధి చెందాలనుకోవడం చిన్నవి వాటితో పోటీచేయకపోవడం యిన్నటి పరిస్థితిలో పరిపాటయింది పత్రికలు పెద్ద పరిశ్రమలుగా ఉన్నవి. ఎక్కువ డబ్బు పెట్టేవారు పెద్ద పత్రికల్ని నడుపుతారు.

"సంపాదకుని గురించి నేనుమాట్లాడటం లేదు- ఆయన పరిశ్రమపై ఖరీని బలపర్చాలి క్రమేణా పెద్ద జాతీయ పత్రికలు చిన్నవాటిని కబళిస్తున్నవి. ఆవేళపత్రికలుంటే వివిధ అభిప్రాయాలు ప్రచురించ బడుతాయి. లేవుగనుక పరిమితి సమస్య ఏర్పడింది.

పోర్చుగీసువారి అభ్యర్థన

ఒక విదేశ సైనికులు ఆ ప్రాంతాలలో అడుగిడడానికి భారతప్రభుత్వం ఎలా అంగీకరించగలదో నాకుతెలియకుండా ఉంది- మనం విదేశీ పాలనను వ్యతిరేకిస్తున్నాం గనుక అది ఎన్నటికీ జరగదు"అని నెహ్రూఅన్నారు.

అల్జీరియా సమస్య

అల్జీరియాలోని సమరం సమసిపోయి ఫ్రెంచి అల్జీరియా జాతీయులు స్నేహపూర్వకమయిన ఏర్పాట్లు చేసుకోగల రోజువస్తుందనీ, అల్జీరియాకు స్వయం నిర్ణయాధికారం లభిస్తుందనీ తాను ఆశిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ అన్నారు- డిగాలీ ప్రకటన లోగడ ఫ్రెంచి అధికారులు చేసిన ప్రకటనల కన్న మెరుగనీ, దానిపై అల్జీరియా జాతీయుల సమాధానం ఉభయపక్షాలనూ దగ్గరకుచేర్చినదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

బొంబాయి రాష్ట్రి విభజన సరైనది

న్యూయార్క్ టైమ్స్ పత్రిక అభిప్రాయం

న్యూయార్క్, అక్టో 9

ప్రాతివదిక మానవతా సమస్యతో సంబంధించిన అంశం కాబట్టి బొంబాయి రాష్ట్రంలోని భాషా సమస్యను పరిష్కరించడానికి ఇండియా పూనుకొని రెండు భాషా రాష్ట్రాలుగా బొంబాయిని విభజించ బోవడం సరైన పద్ధతి అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిన్న వ్రాసింది

దేశ సమగ్రసమైక్యతకుభాషా విభిన్నతలు అడ్డమవుతాయన్న భయంతో ప్రధాని నెహ్రూ సిద్ధాంత రీత్యా బొంబాయి విభజనను అంగీకరించడం లేదు. కాని అక్కడి ఇరుపక్షాలవారు ఒప్పుకొని ఒప్పందానికి వచ్చారు. బొంబాయి రాష్ట్రం విభజించ దగినంత పెద్దదికూడాను అని న్యూయార్క్ టైమ్స్ వ్రాసింది.

అరుంధతి నవయువక మహాసభ

హైదరాబాద్, అక్టో 9

12-10-59 సోమవారంసాయంత్రము 6 న్నర గంటలకు తిలక్ మెమోరియల్ హాలు [రామకోటి]లో విజయదశమి 2 వ వార్షికసమావేశము శాసన పరిషత్తు అధ్యక్షులు పద్మభూషణ, ఆంధ్రి పితామహ శ్రీ మాడపాటిహనుమంతరావుఅధ్యక్షతన జరుగును- మాజీమంత్రి శ్రీ బైరెడ్డి యాదవ్ జంగ్ [ఎం-ఎల్-సి] సభను ప్రారంభిస్తారు, శ్రీ వాసుదేవ నాయక్ [ఎం-ఎల్-ఏ], శ్రీ వి-రామారావు (ఎం-ఎల్-ఏ) మున్నగు ప్రముఖులు ఉపన్యసింతురు.

నగర వార్తలు

ఆర్యసమాజము విజయదశమి ఊరేగింపు

ఈ సంవత్సరము 11-10 59. ఆదివారము పగలు 2 గంటలకు ఆర్యసమాజము కిషన్‌గంజ్ హైదరాబాదు నుండి ఎప్పటివలె పెద్ద ఊరేగింపు బయలుదేరును, ఇందు హైదరాబాదులోని సమస్త ఆర్యసమాజములు, ఆర్య సంస్థలు పాల్గొనును మరియు నికింద్రాబాదు ఆర్యసమాజపు ప్రధానులు శ్రీ రామరత్న గజారూఢులై ఊరేగింపు [నగరకీర్తనమున]కు నేతృత్వము వహించెదరు.

ఉదయము 8 గం॥కు కిషన్‌గంజు సమాజములో సంధ్యా హవనములు జరుగును, తదనంతరము శ్రీ వినాయకరావు విద్యాలంకారు (ఎం.పి.) ధ్వజారోహణ మొనర్చెదరు.

బాలల ఉత్సవదినము

గాంధి మరియు అనిబీసెంటు జన్మదిన సందర్భముగా బేసిక్ మరియు కమ్యూనిటి సెంటర్ పాఠశాల [దేవల్ ఝాంసింహ]లో బాలలఉత్సవదినము శ్రీ రజ్జాలాల్ అధ్యక్షతన జరిగినది. స్థానిక సర్వోదయ కార్యకర్త శ్రీ డి. కృష్ణమూర్తి ప్రభృతులు ఇందులో పాల్గొనిరి.

బేసిక్ ప్రార్థనతో కార్యక్రమము మారంభమైనది- భజన, ధున్, సూత్రయజ్ఞములుజరిగిన తర్వాత అధ్యక్షులు మరియు ఉపాధ్యాయులు ఉపన్యసించిరి. ఈసందర్భములో బాలురకథనపు పోటీ ఏర్పాటుచేయబడినది-

సమావేశాంతంలో శ్రీ రజ్జాలాల్ బాలురకు బహుమతి ప్రదానముచేసి సంఘభోజనముతో కార్యక్రమము ముగిసింది.

రేడియంట్ రీడింగ్‌రూమ్

రేడియంట్ రీడింగ్ రూము సభ్యులు రీడింగ్‌రూమ్ యొక్క మూడవవార్షికోత్సవమును, గాంధీజయంత్యుత్సవమును అత్యుత్సాహంగా అక్టోబరు 2న జరుపుకొన్నారు-

ఉదయము డా॥ రంగస్వామి పతాకోత్సవము చేశారు- ఆతరువాత ప్రముఖులు ప్రసంగించారు- అతిథులకు అల్పాహార విందుజరిగినది. పిల్లలకై ఆటలపోటీలుపెట్టబడినవి-

సాయంత్రం శ్రీ వాసుదేవనాయక్ [ఎం-ఎల్-ఏ] అధ్యక్షతన వినోద కార్యక్రమము ఆరంభమైనది- టి-కె-ఎస్- ఆచార్యులు ప్రసంగించారు.

భరతనాట్యము కుమారిరత్నమాల మరియు కుమారి లీలలచే ప్రదర్శింపబడెను, రేడియంట్ డ్రామెటిక్ సొసైటి వారిచేత "కుంభకోణం" తెలుగు నాటిక నృత్యప్రదర్శన గీతావళి కార్యక్రమాలు జరిగినవి

రాత్రి శ్రీ తాపీ ధర్మారావుచేత బహుమతి ప్రదానము జరిగినది-

జనరల్ శ్రీ నగేశ్ కుపిడ్కోలు

అస్సాం గవర్నరుగా నియుక్తుడైన జనరల్ ఎస్-ఎం- శ్రీ నగేశ్ కుపిడ్కోలు వేళ బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ భీంసేనసచార్ దంపతులతోపాటు వలువురుపిడ్కోలు ఇచ్చారు- ఆయన నిన్న ఢిల్లీవెళ్లారు

గాంధీవైద్యకళాశాల

గాంధీవైద్యకళాశాల విద్యార్థి సంఘ సర్వసభ్యసమావేశం నిన్నజరిగినప్పుడు యీవిద్యా సంవత్సరంలోనే వచ్చే టరంనుండి విద్యార్థులకుయూనిఫారంఉండాలని నిర్ణయించబడింది-

బాలురు తెల్లని ప్యాంటు, తెల్లని షర్టు, బ్లూనెక్ టై వేసుకొని తరగతులకు హాజరవుతారు- బాలికల యూనిఫారం నిర్ణయించబడలేదు- గాంధీ వైద్య కళాశాల విద్యార్థిసంఘాధ్యక్షుడు శ్రీ హెచ్- వి- సుందర్ అధ్యక్షత వహించారు-

మహిళాకళాశాలవిద్యార్థినుల విహారయాత్ర

నారాయణగూడలోని రాజబహదర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాలకు చెందిన 85 గురు విద్యార్థినులు దక్షిణభాగాత దేశం, సింహళంలో 25 రోజులపాటు పర్యటించిహైదరాబాద్ తిరిగివచ్చారు- బోటనీ లెక్చరర్ కుమారి వి- సత్యమ్మ నాయకత్వం వహించారు-

ముఖ్యమంత్రిపై విమర్శ

తిరుపతి విశ్వవిద్యాలయ చర్యపై ఛాన్సలర్ తీర్పుకునివేదించబడినప్పుడు ముఖ్యమంత్రి ఆవిశ్వవిద్యాలయాన్ని విమర్శించడంపై శ్రీ కె-ఎల్-నరసింహారావు [ఎం ఎల్-ఏ] విమర్శించారు- విశ్వవిద్యాలయ అధికారులు చాలముందుగా వేనామి నేషన్లదాఖలు చేయవలసిన తేదీలను ప్రకటించారనీ, సెప్టెంబర్ 10 న గజిట్‌లో ప్రకటించబడిందనీ ఆయనన్నారు-

జనాభాలో ఒకశాతం ఎప్పుడూ రైళ్ళలోనే ఉంటారు

భారత రైల్వేల సిగ్నల్ ఇంజనీరింగ్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్ ఏ. శ్రీనివాసన్ యిక్కడ సైన్సు సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచంలో భారతరైల్వేది నాల్గవ స్థానమనీ, దేశజనాభాలో 1 శాతం ఎప్పుడూరైళ్ళలోఉంటారనీఅన్నారు.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టో 9

వల్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు బియ్యం	62-0-0	65-0-0
వెంకట్లు కొత్త	84-0-0	88-0-0
సాంబార్లు కొత్త	78-0-0	76-0-0
కొత్తసాంబార్లు	70-0-0	75 0-0
నూకలు	40-0-0	52-0-0
వరంగల్ సాంబార్లు	78-0-0	79-0-0
కందులు పెద్దవికొత్త	58-0-0	68-0-0
కందులు చిన్నవికొత్త	50-0-0	58-0-0
మినుములు	49-0-0	52-0-0
పెసలు	44-0-0	45-0-0
శెనగలు	70-0-0	85-0-0
పెసళ్ళు కొత్త	50-0-0	54-0-0
తెల్లజొన్నలు	58-0-0	54-0-0
పచ్చజొన్నలు	40-0-0	41-0-0
మిరపకాయలు	240-0-0	800-0-0
నువ్వులు		
ఉల్లిగడ్డ కొత్త	20-0-0	80-0-0
చింతపండు కొత్త	150-0-0	18 -0-0
నల్ల నువ్వులు	81-0-0	88-0-0
తెల్ల నువ్వులు	97-0-0	104-0-0
బోధన్ చక్కెర [సంచిలో]		
పెద్ద కందిపప్పు	88-0-0	90-0-0
చిన్న కందిపప్పు	78-0-0	80-0-0
పెసరపప్పు	56-0-0	57-0-0
పెసరపప్పు	74-0-0	75-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
ఆముదాలు	66-0-0	67-0-0
అంబపిండి	59-0-0	60-0-0
ఇలాతికాయ చిన్న	88-0-0	49-0-0
యెర్ర నువ్వులు	97-0-0	99-0-0
యెర్రబొబ్బర్లు		

12 శేర్ల మణుగు

అల్లం	12-0-0	18-0-0
యెల్లిగడ్డ	9-0-0	11-0-0
పల్కు నూనె	18-8-0	18-9-0
ఆలుగడ్డలు		



జ్ఞాపకం ఉంచుకోడం తేలికే . . .
శ్రీగజానన్ స్టోర్స్
సుల్తాన్‌బజార్, చౌరస్తా, హైదరాబాద్.
అన్ని రకాల
చీరెలు * బట్టలు * స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు
దసరా-దీపావళికి
తగ్గింపు రేట్లు
వచ్చి చూడండి.
A A.

పసందైన 12 వ సంయుక్త వారము.
రాజశ్రీ ప్రొడక్షన్స్
"శభాష్ రాముడు"
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, రేలంగి.
సాగర్ & అలంకార్
హైదరాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 2-15. 6-00 మరియు 9-30 గం॥
మార్కండేయ-వరంగల్. భారత్ టాకీస్ - కరీంనగర్.
Nima) రాజశ్రీ రిలీజ్.

6 వ సంయుక్త వారము
అద్భుతమైన కుటుంబములకు ఆకర్షణీయ చిత్రము.
అనుపమ చిత్రా వారి
సంతాన్
తా॥ రాజేంద్రకుమార్, కామినికదం, నజీర్ హుస్సేన్,
దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: దత్తారాయ్.
జమ్‌ఖుద్ మహల్ చిత్రి
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
జమ్‌ఖుద్ మహల్ లో అక్టోబర్ 12 సోమవారం నుండి ప్రతిరోజు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.
[Trupix] - కవితా పిక్చర్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారం!
ప్రతివారు చూచి ఆనందించుచున్న ఉత్తమ చిత్రం
పద్మినీ పిక్చర్స్ వారి
వీరపాండ్య కట్టబ్రహ్మన
[గేవాకలర్ తెలుగు చిత్రం]
తా॥ శివాజీగణేశన్, జెమినీగణేశన్, ఎస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి
దర్శకుడు, నిర్మాత: బి. ఆర్. పంతులు.
సంగీతం: వెంకటాచారి.
కమల్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్
హామా - వరంగల్.
ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30
(Trupix) - శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ -

ముచ్చటైన 3 వ వారము
బక్షీజంగ్ బహదూర్ వారి
టిప్పు సుల్తాన్
తా॥ రాజన్, అనితాగుహ, సురేష్ కృష్ణకుమారి, రూప్‌మాల, నూతనటి జీత్‌కాల.
దర్శకత్వం: జగదీశ్ గౌతం.
ప్యాలెస్ లక్ష్మి
హైదరాబాద్ వరంగల్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
త్వరలో: లిబర్టీ- నాంపల్లి.
(Trupix) - హంసా పిక్చర్స్ రిలీజ్ -

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.
గురుదత్ ఫిల్మ్స్ సమర్పించు
* కాగజ్ - కె - ఫూల్ *
[సినిమాస్కోపులోతయారుచేయబడిన ప్రథమభారతీయచలనచిత్రం]
తా॥ వహీదారెహమాన్, గురుదత్, బేబినాజ్, జానీవాకర్
దర్శకత్వం: గురుదత్. సంగీతం: ఎస్. డి. బర్మన్, లిరిక్స్: కైఫీ అజ్మీ
అశోక్ & మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్
రెండు సినిమాలలోను సినిమాస్కోప్ లెన్సు మరియు పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయబడినవి.
గమనిక :- రెండు థియేటరులలోను మొదటివారము ప్రతిరోజు 3 ఆటలు: 3-30. 6-30 9-30
అశోక్ టాకీస్‌లో రేపు మధ్యాహ్నం 12-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.
(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియపరచడమేమనగా కొండపల్లి నర్సింగరావు వల్ల వరంగల్ కుళరావు సాం॥ బ్రాహ్మణ కొత్తపల్లి హోం మహాము మానుకోట తాలూకా) నా ముఖ్యార్థ అముంకంటూ ఉండెను నా పనులు ప్రక్రమముగా అరుచుకొనక పోవుటచే, ఇట్టి నర్సింగరావును ఈ తారీఖు నుంచి నేను నా ముఖ్యార్థు అంగ తొలగించినాను. అతను ఈ తారీకు నుంచి నా పేరుగునుండి ఎద్దైనైన వ్యవహారములు చేసిన చెల్లనేరవు.

ఇట్లు
కొండపల్లి
వెంకట రామనర్సింహ్మారావు
ఉర్పు, వెంకటాద్రి వల్ల నారయ్య
సాం॥ నైనాల, తా॥ మానుకోట,
జిల్లా వరంగల్.

అమ్మకమునకు

హార్ట్/సాఫ్ట్ రాక్ బౌల్డర్స్ సుమారు 30.000 cft.

పైన పేర్కొనబడిన బౌల్డర్స్ తేగంపేట (విమానాశ్రయం) వద్ద లైన్స్ కార్పొరేషన్ వద్ద అప్పులు పెట్టబడియున్నట్టివి చిల్లర గాను మరియు హోల్ సేల్ గాను అమ్మబడును; అమ్మకపు వివరములకు సంప్రదించండి.

ఎస్. రామచంద్రయ్య
C/o పి. లక్ష్మయ్య,
92/A. పరోజినీదేవిరోడ్,
సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

ముక్కోటి ఆంధ్రులు ముక్త కంఠంతో పొగడుచున్న ఉత్తమ జానపద చిత్రము.

శ్రీ వెంకటరమణ ఫిల్మ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

సంగీతం: టి. వి. రాజు. సంభాషణలు: సముద్రాల జూనియర్.

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.

దీపక్ మహల్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

(Nima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd. at the Golkonda Patrika Printing Press Hy'bad (A.P)

'పంచాయతీ సమితుల స్థాపనతో ప్రజలకే అధికారాలు'

రాష్ట్ర గవర్నరు శ్రీ భీంసేన్ సచార్ విశదీకరణ

విజయవాడ, అక్టో 9

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ పతీపమేకంగా 1959 అక్టోబరు 8వ తేదీన విజయవాడ దగ్గరగావున్న కేసంపల్లి కుష్ఠురోగుల కేంద్రానికి వెళ్ళారు- శ్రీమతి లలితా సచార్ రోగులకు దుస్తులు పంచిపెట్టారు. శ్రీ సచార్ అక్కడి ఇన్ చార్జి డాక్టరుతో కుష్ఠురోగులకు వ్యాపకం కలిగించే నిమిత్తం ఒక పెరటితోటను వేయవలసిందిగా సూచించారు. ఆ తరువాత గవర్నరు గన్నవరంలోని పశువైద్య చికిత్సాలయాన్ని కోళ్ళ పెంపక కేంద్రాన్ని చూచారు. ఈ రెండిటిని పశు సంవర్ధనశాఖ నడుపుతూవుంది. అక్కడే డా॥ సి. బి. రాయుడు పశుకార భవనసంఘ కాలనీలో నడుపుతూవున్న పిగ్గరీ యూనిటును చూచారు.

ఉదయం గవర్నరు స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇతర వ్యక్తులకు దర్శనమిచ్చి మాట్లాడారు. ఆతరువాత గన్నవరంనుంచి నూజివీడు చేరుకొన్నారు. అక్కడకూడా వివిధ సంస్థల ప్రతినిధులు గవర్నరు దర్శనం చేసుకొని మాట్లాడారు.

నూజివీడులో శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్‌లో జరిగిన బహిరంగ సభలో గవర్నరు ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రజలకు నవంబరు 1వ తేదీ చాలా ముఖ్యమైన రోజనీ, ఆనాడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చిందనీ తెలిపారు. ఈ సంవత్సరం నవంబరు ఒకటో తేదీ ఆంధ్ర ప్రజలకు మరో విశేషాన్ని తెస్తూవుంది. ఆరోజు నుంచి చట్టబద్ధంగా ఏర్పాటైన పంచాయతీ సమితులు అమల్లోకి వస్తున్నాయి. అంటే వాటివల్ల మీ ఇష్టప్రకారం మీ ప్రాంతాన్ని అభివృద్ధి పరచుకొనే హక్కు మీకు కలుగబోతున్నది. స్వరాజ్యం ముఖ్యోద్దేశంకూడా అదే. మొదట స్వరాజ్యం వచ్చింది. తరువాత ఆంధ్రప్రదేశ్ వచ్చింది, ఇప్పుడు నిజమైన స్వరాజ్యం వొస్తూవుంది, ఇట్టిస్వరాజ్యంకోసమే గాంధీజీ, సర్దార్ పటేల్, పండిత నెహ్రూ తదితర నాయకులు తమ జీవిత సర్వస్వాలను త్యాగంచేసి పాటుపడుతూ వొచ్చారని గవర్నరు అన్నారు.

ఈ నిజమైన స్వరాజ్యంవల్ల కలిగే లాభాలను గవర్నరు వివరిస్తూ ఇంతకు క్రితం పైవాయకులూ, పైప్రభుత్వమూ మాత్రమే చెలాయిస్తూవున్న అధికారాలు హక్కులు ఇప్పుడు ప్రజా ప్రతినిధుల సంస్థలైన పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు దఖలు పరచబడుతున్నవి. మన రాష్ట్రానికి 14000 పంచాయతీలు ఏర్పడబోతున్నవి. రాష్ట్రంలోని ప్రతి తాలూకాకు అభివృద్ధి బ్లాకులేర్పడగలవు- అని ప్రజల ఆర్థిక స్థితిగతులనూ వారి సామాజిక సాంస్కృతిక జీవితాన్ని బాగుపరుస్తాయి. స్థానిక ఇరవులను పూర్తివినియోగానికి తెస్తాయి. పంచాయతీలు ప్రాథమిక పరిపాలనా సంస్థలుగా పనిచేస్తే డెవలప్‌మెంటు బ్లాకులు గ్రామాల వ్యావసాయిక, సామాజిక విద్యావైజ్ఞానిక పరిస్థితులను వృద్ధిలోకి తెస్తాయి. ఈ విధంగా ఎన్నాళ్ళుగానో ప్రజలుకంటూ వచ్చినకలలు ఇప్పుడు నిజం కాబోతున్నాయి. అయితే హక్కులతో, అధికారాలతో పాటు కొన్ని విధి బాధ్యతలుకూడా మీద పడతాయన్న సంగతి గుర్తుంచుకోవాలి. మీరు పంచాయతీలకు నిజాయతీగల మనుషులనే ప్రతినిధులుగా ఎన్నుకోవాలి. ఆ ప్రతినిధులు పన్నులు సక్రమంగా వసూలుచేసి ఆ డబ్బును ప్రజాసంక్షేమం కోసం - అనగా స్కూళ్ళు, రోడ్లు, వినోద స్థలాలు మొదలగు గ్రామావసర కార్యాలకు ఖర్చుపెట్టాలి అని గవర్నర్ సచార్ అన్నారు-

సిద్దిపేటచేనేత సహకార సంఘం

సిద్దిపేట, అక్టోబర్ 8

తాలూకా సిద్దిపేట జిల్లా మెదక్ చేనేతసహకార సంఘం శివ మహాసభ బోడ దుబ్బయ్యగారి అధ్యక్షతన మధ్య జరిగినది. శ్రీ కృష్ణారావు డిప్యూటి రిజిస్ట్రార్ గారు మహాసభను ప్రారంభిస్తూ సహకార సంఘాలముఖ్య ఉద్దేశాన్ని సభికులకు వివరించారు. కొంతమంది ముఖ్యులు మాట్లాడిన తర్వాత కార్యదర్శి నివేదిక శ్రీకడవేట్లనర్సయ్యగారు ప్రవేశపెట్టారు ఈసభ ఏకగ్రీవముగా ఆమోదించినది.

కేంద్రయితర సంస్థల మహాసభలో పాల్గొనేందులకు ప్రతినిధిగా గుండు గౌరయ్య గారిని మహాసభ ఎన్నుకున్నది- ప్రభుత్వం రిబేటును రద్దు చేసి సంఘ కార్యకర్తలకు ప్రభుత్వం వేతనాలు యివ్వాలని మహాసభ తీర్మానించినది.

నూతన కార్యవర్గానికి పోటీజరిగి యీ క్రిందివారు ఎన్నికయినారు.

అధ్యక్షులు: శ్రీ బోడ దుబ్బయ్యగారు, ఉపాధ్యక్షులు: శ్రీ ఇరుకుల చంద్రయ్యగారు, కార్యదర్శి: శ్రీ గుండు గౌరయ్యగారు, కోశాధిపతి శ్రీ లగిశెట్టి సత్తయ్య-

కడవేర్గు ధర్మయ్య, అబ్బత్తిని నరసయ్య, రచ్చకిష్టయ్య, సూరంరాజయ్య చిప్ప నారాయణ, బిట్ల లక్ష్మీనర్సు, నర్మెట వెంకటరాములు సభ్యులు.

హరికథా కాలక్షేపము

భువనగిరి, అక్టో 9

గురువారము 8-10-59 వ తేదీ నుండి సంపూర్ణ మహాభారతము శ్రీ దత్తనగర్ నివాసులగు సువర్ణ హస్త కంకణ బిరుదాంకితులగు హరికథా కేసరి బ్రహ్మశ్రీ బోలాశంకర్ నారాయణదాసుచే హరికథా రూపమున ఇరువది రెండురోజులు చెప్పబడును-

ప్రతిరోజు రాత్రి 9 గంటలకు భువనగిరి, బహరుపేట మంచాల విశ్వనాథంగారి భవనమువద్ద యీ హరికథా కాలక్షేపము జరుగుతుంది-

సంక్షిప్తవార్తలు

భారతదేశంలో పెట్టుబడి పెట్టాలని మురార్జీ విజ్ఞప్తి

వాషింగ్టన్, అక్టో 9

భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న యిక్కడ అమెరికా బ్యాంకర్లు వ్యాపారులసమావేశంలో ప్రసంగిస్తూ భారత పరిశ్రమలకు ఎక్కువగా పెట్టుబడి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

మా సోషలిజం ప్రయివేటు పెట్టుబడిని నిషేధించదు

సోషలిజానికీ కమ్యూనిజానికీ తేడావుందనీ, తన దేశంలోని సోషలిజం కేపిటలిజమూ కాదూ, కమ్యూనిజమూ కాదనీ శ్రీ మురార్జీ విలేఖరులగోష్ఠిలో చెప్పారు. భారత సోషలిజం ప్రయివేటు పెట్టుబడుల్ని నిషేధించదని స్పష్టపరిచారు.

బోటుప్రమాదంలో యిద్దరు మృతి

శాన్ఫూర్, అక్టో 9: గంగ నదిలో నిన్నజరిగిన ఒక బోటు ప్రమాదంలో బోటులో ఉన్న 13 గురిలో యిద్దరు చనిపోయారు. అందులో 9 మంది పెండ్లికి వెడుతున్నారు. 12 ఏండ్ల బాలిక తన 50 ఏండ్ల తల్లిని కాపాడింది.

సావర్కర్‌కు డాక్టరేట్

పూనా, అక్టో 9: పూనా విశ్వవిద్యాలయం నిన్న ఒక ప్రత్యేకోత్సవంలో హిందూమహాసభ మాజీ అధ్యక్షుడు వి. డి. సావర్కర్‌కు గౌరవ డాక్టరేటు బిరుదును ప్రదానంచేసింది- సమితినిధిలో ఇండియా భాగం

న్యూయార్క్, అక్టో 9: ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిధి (అభివృద్ధి చెందని ప్రాంతాల సహాయార్థం)కి భారతదేశం 20 లక్షల డాలర్లను యిస్తుందని సమితిలోని భారతశాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. జా అన్నారు.

ఇరాకు ప్రధాని ఆరోగ్యం

బగ్దాద్, అక్టో 9: మొన్న హత్యాప్రయత్నంలో గాయపడిన ఇరాక్ ప్రధాని జనరల్ కాశిం నిన్నరష్యా డాక్టర్లుకూడ పరీక్షించారు. 43 గుండ్లు ఆయన శరీరంలోనికి దొర్చుకొనిపోయినవి- చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం బాగుపడింది.

బెంగాల్ వరదలు

కలకత్తా, అక్టో 9: పశ్చిమబెంగాల్‌లోని యిటీవల వరదలవల్ల 9 జిల్లాలలో 6 వేల చ. మైళ్ళ ప్రదేశానికి నష్టం కలిగింది- బుర్డ్వాన్ జిల్లాలోనే 8 మంది వరదలకు చనిపోయారు- పైనికులు, విమాన దళం వారు బుర్డ్వాన్, ముర్షీదాబాద్, హౌరా, వాడియా జిల్లాలలో రిలీఫ్ పనులలో పాల్గొంటున్నారు- దామోదరనది వరదమట్టం తగ్గుతున్నది.

రాష్ట్రవార్తలు

నల్లగొండ

కలక్టర్ శ్రీ శ్రావణకుమార్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ జిల్లాలో యింతవరకూ చివ్వు మొత్తాల పొదుపు ఉద్యమంక్రింద రు. 3 లక్షల 65 వేలు సేకరించబడినవన్నారు. ఇంకా యీ ఉద్యమాన్ని విస్తృతం చేయాలని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

మరో ప్రత్యేక సమావేశంలో కలక్టర్ జిల్లాలోని కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాన్ని సమీక్షించారు. అందరు బి. డి. ఓ. లు, తహసీల్దారు డిప్యూటీ కలక్టర్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

పరిగి విద్యార్థి సంఘ ఎన్నికలు

పర్గి, అక్టో 7

ఇచ్చట విద్యార్థుల క్రమశిక్షణాభివృద్ధికతన ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఘ ఎన్నికలు జరిగినవి- ఈ సంవత్సరము కోసము మాత్రమే పాఠశాల నాయకునిగా వెంకటరెడ్డి యను 11వ తరగతి విద్యార్థిని ఎన్నుకొనిరి- శ్రీ హెడ్మాస్టరుగారు అధ్యక్షులుగా అంగీకరింపబడిరి- విద్యార్థుల ఉత్సాహం, హెడ్మాస్టరుగారి ప్రోత్సాహంవల్ల పాఠశాల కెదురుగా 100 గజాల "రోడ్డు" శ్రమదాన పూర్వకముగా నిర్మించిరి- శ్రీ సయ్యద్ ఫిజికల్ మాస్టర్ నిర్వికారామకృష్ణపల్లి పాఠశాలావరణలోనే ఇదే విధంగాఒక "చేదబావి"కూడ ప్రత్యక్షమారంభించారు- అనతి కాలములో "బావి" పూర్తిగా త్రవ్వబడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తపరచడమేగాక పురప్రముఖులు కొందరు కాయకష్టుల సాయపడుతున్నారు-

[ఓ- వి-]

గద్వాలలో కళాశాల స్థాపనకృషి

ఆర్థికంగా ఇతరత్రా సహకరించాలని ప్రసంగాలు

[మా.వి]

గద్వాల, అక్టో 9

ఉస్మానియా విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ శాఖాధ్యక్షులు శ్రీయుత డాక్టరు సుబ్బారావుగారు, హైదరాబాదు న్యూసైన్సు కళాశాల ఉపధీశాస్త్రాచార్యులు శ్రీ యుతులు రఘురామరావుగారలు యీ నెల మూడవ తేదీనాడు సాయంత్రం 6 గంటలకు గద్వాలకు వచ్చిన సందర్భములో గద్వాల కళాశాల వ్యవస్థాపక సంఘమువారు స్థానిక ఉన్నత పాఠశాలలో పురప్రముఖుల సమావేశం యేర్పాటు చేసినారు.

ఈ సభకు శాసనసభ్యులు శ్రీయుత డి. కె. సత్యారెడ్డిగారు అధ్యక్షత వహించారు. కళాశాల కమిటి కార్యదర్శి శ్రీ పాగా పుల్లారెడ్డిగారు కళాశాల నిర్మాణము గద్వాలలో జరుగుటకై యింతవరకు జరిగిన కృషిని గురించి వివరిస్తూ, "మహాబూబు నగర జిల్లాలోని గద్వాల- ఆత్మకూరు, వనపర్తి-కొల్లాపురం అనే సంస్థానాలు అన్నిటిలో ప్రజల విజ్ఞానంలోనేమి విద్యావ్యాప్తి విషయంలోనేమి ప్రజల భావుకత్వంలో నేమి వ్యత్యాసమేమీ లేకుండా ఒకే విధంగా వున్నది. ఈ అన్ని తాలూకాల్లోనూ హైదరాబాదుమీద పోలీసు చర్యలు జరిగిన తర్వాత వరకూ ఒకే విపాదకర స్థాయిలోనే విద్యాపరిస్థితులు వుండినవి.

ఈ అన్ని సంస్థానాలూ విద్యా విహార రంగాలనే పండిత పోషణకు కల్పవల్లులనీ దేశమంతా మారుమ్రోగినవి, అందులో వెనుక గద్వాల సమ్మాన మందని కవీ- పండితుడేలేడని వచ్చును; కాని ప్రజల విషయంలో ఆవాడు 360 గ్రామాలు దాదాపు కలిగివున్న గద్వాల సంస్థానంలో గద్వాల నగరంలో శ్రీ సీతారాం భూపాలు కాలంలో, ఒక్క ప్రాథమిక పాఠశాలవుండినది, తదుపరి తాలూకా మొత్తంలో రాబోలి, అయిజకట్టు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు వెలసినవి. గద్వాలలో వున్నత పాఠశాల గావింపబడినది- 1949 సంవత్సరంలో హెచ్- యస్. యల్- సి- పరీక్షలో పాల్గొన్న గద్వాల విద్యార్థులు 20 మంది. ఈ వైవిధ్యాన్ని విధానంగా ఆలోచిస్తే ఆనాటి సంస్థానాధీశ్వరుల లోచనాన విధానంవేరు- దృక్పథం వేరు. పండితులై వచ్చిన వారిని రిక్తహస్తాలతో పంపలేదు. కాని తమ పాలనలోని ప్రజలను విద్యావంతులను చేయవలసిన ధర్మం తమది అన్న ఆలోచన వారికి లేకపోవడమే యిందుకు కారణం.

1949 లగాయతు గద్వాలలోని దాదాపు 60 గ్రామాలు అలంపురములో చేరి, యీ పుణ్యయ గద్వాల అలంపురం తాలూకాలలో ప్రతిన్న గ్రామంలోనూ ఒక ప్రాథమిక పాఠశాల వెలకొల్పబడినది. అయిజలో, హైస్కూలు. గట్టులో హైస్కూలు, గద్వాలలో మరికొన్ని ప్రాథమిక పాఠశాలలు- బాలికలకు వేరుగా ఇంకొక మాధ్యమిక పాఠశాల వెలకొల్పబడినవి ఇందులకు కారణం- పరిపాలనా విధానాలు మారినవి- పరిపాలనాధికారం ఒకరి చేతినుండి అందరు ప్రజల హస్తగతమైనది. మూగవోయిన ప్రజల గొంతులోని బొంగురు తనము మాసిపోయినది- యీనాడు పరిపాలనాధికారము తమ చేతికి వచ్చినందున ప్రజలు తప్పనిసరిగా విద్యావంతులు కావలసిన అవశ్యకత యేర్పడినది.

గద్వాల హైస్కూలులో యింతవరకు యేనాడూ హెచ్-యస్-సి-పరీక్షలో వుత్తీర్ణులైనవారిలో నూటి 90 శాతమునకు తక్కువ రాలేదు మరి వీరందరూ తర్వాత యేంచేస్తున్నారు? ఉత్తీర్ణత గొప్పశాతంలో వుండినా వారందరు కళాశాల విద్యాభివృద్ధికి పోయిన వారిశాతం అతి స్వల్పంగా వున్నది. విద్యార్థినుల స్థితి మరీ అధ్వాన్నంగా వున్నది- ఆర్థిక సౌష్టవం లేక దూరప్రాంతాలకు కాలేజీలకు వెళ్ళజాలక విరమించుకుంటున్నారు-

కర్నూలులో కళాశాలలున్నవి. మనకు సమీపమే, అయినా అవి వెంకటేశ్వర విశ్వ విద్యాలయానుబంధములు కావడంతో తెలంగాణ వారికి ఆ విశ్వ విద్యాలయ పట్టభద్రత జీవిత భద్రతను గ్యారంటీ చేయలేవు- మహాబూబు నగరంలోనూ వనపర్తిలోనూ పాలిటెక్నిక్ కళాశాలలు వెలకొల్పబడినవి- కాని అవి యింజనీయర్లుగా మాత్రమే తయారగుటకు పనికి రాగలవు. అందరు విద్యార్థులూ యింజనీయర్లేకాలేరు. యితర వివిధ శాస్త్ర-కళా సాహిత్య రంగాలలో అభిరుచి-ప్రవేశమూ ఆవేశమూవుండే విద్యార్థులుకూడవుంటారు-అలాంటివారికి యీ కర్నూలు- మహబూబు నగరములు అంతగా ఉపయోగ్యములుకాకున్నవి.

పోలీసు చర్యల నాటినుండి నేటివరకు మన తెలంగాణ ప్రాంతంలో అన్ని జిల్లాలలో మహబూబు నగరం జిల్లా మినహాయించి వివిధ కళాశాలలు వెలకొల్పబడినవి. ఈ వివిధ పరిస్థితులను అవగాహన చేసుకొని కొన్నాళ్ళక్రితం స్థానికశాసన సభ్యులు శ్రీ సత్యారెడ్డి, శ్రీ రాజా కృష్ణరాం భూపాలుగారలూ అత్మకూరు రాజాగారూ, శాసనసభ్యులూ మరికొందరు సమావేశమై చర్చించి యీపరిపరి తాలూకాలన్నిటికి ఉపయుక్తంగా గద్వాలలో వచ్చేయేటినుండి సైన్సు-కామర్సు-ఆర్టు కళాశాల వెలకొల్పనిర్ణయించుకొని ఒక కమిటీని యేర్పాటుచేశాము. గద్వాల రాజా శ్రీ కృష్ణరాం భూపాలుగారుదాదాపు రెండు మూడు లక్షల తెలుగు కిమ్మతుగల తమచారి శాశ్వతమైనకోటనంతా కళాశాలకై యిచ్చినారు. అంతేకాక ధర్మిచరుకూడ దాదాపు అయిదారు వేలకు మించే అల్మయిరాలు వగైరాలతోపాటు నగదుగా 25 వేల రూపాయలు విరాళం యిచ్చుటకు అంగీకరించినారు. గద్వాల శాసనసభ్యులు శ్రీ సత్యారెడ్డిగారు 2500 రూపాయలునూ గద్వాలమండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గిట్టుపరసింహయ్యగారు 2500 రూపాయలునూ విరాళమిచ్చినారు. ఇప్పటి కాలేజికి సరిపోవువిధముగా కోటలోచేయవలసిన మార్పులు ప్లానులు తయారైనవి, కళాశాల కమిటీ నియమావళి రూపొందించబడినది. కళాశాల కమిటీ కార్యాలయం వెలకొల్పబడి పనిచేయుచున్నది. కళాశాల ఆరంభం అగునాటికి కనీసం ఒక లక్షరూపాయలు అవసరంగావున్నది. ఈ సమస్యా ప్రాధాన్యం- జరిగినకృషి దాతల విరాళ దాతృత్వములనూ అవగాహన చేసుకొని ప్రజలందరూముందుకొచ్చి ఆర్థికంగా సహాయపడి విజయవంతంగావించాలని ప్రార్థిస్తున్నాను" అని ముగించారు.

తాశీల్దారు నారాయణరావుగారు తమ ప్రసంగంలో నేడుమొత్తంఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థాన ప్రాంతాలు వెనుకబడివున్నవి. ప్రభుత్వ విధానాలు మారగానే ప్రజల బాధ్యతలు పెరిగినవి. భావనలూ మారినవి. ఈవెనుకబడిన సంస్థానాలు మిగతా ఆంధ్రప్రదేశ్‌వలెనే సర్వతోముఖాభివృద్ధికి రావాలి. అందుకు కేవలం ప్రభుత్వమును నీవెత్తి చే కొట్టుకొమ్మని ప్రజలు కూర్చుంటే వెనకేపడిపోతారు కాలేజి వ్యవస్థకు గద్వాల్లో సన్నాహాలు యింతవరకు సమైక్య కార్యదీక్షతో సాగుతున్నవి. గద్వాల తాలూకా ధనిక ప్రజలు శ్రామికదరిద్రులు కారు. ఇటీవలనే కాబాల వెంకన్న శ్రేష్ఠి బదర్స్‌వారు విద్యార్థుల వసతి గృహానికి రెండులక్షల భవనము దానంచేసినారు. కాలేజికి గట్టునరసింహయ్యగారు 2500/- విరాళం ఇచ్చినారు. కార్యనిర్వాహకులు దాతలను సమీపించి ఒప్పించే విధానాలబట్టి వారి దాతృత్వం బయటపడుతుంది-ఈమహత్తర కార్యానికి యిచటిఅధికారవర్గం ముఖ్యంగా నామటుకునేను మనస్ఫూర్తిగా సహకారంచేస్తాను అని హామీ ఇస్తున్నాను అన్నారు.

శ్రీ డాక్టరు సుబ్బారావుగారు మాట్లాడుతూ సరస్వతీ కనకాభిషేకం జరిగిన యీనగరాన్ని చూడవలెనని చాలా కాలంనుండివున్న మాకోర్కెను యీనాడు తీర్చుకోగలిగినాము. కోయెడ్యుకేషన్ సమస్య యీ నాడు లేదు. అది దాదాపు రెండు దశాబ్దాల పాతది. ఈనాడు ఆడవాళ్లే మెడికల్ కాలేజీలలో యెక్కువగావచేరి యెక్కువ సంఖ్యలో ఉత్తీర్ణులగుచున్నారు. ఇక్కడ కళాశాల వెలకొల్పుకుంటే మీరు ముఖ్యంగా ఆడపిల్లలకుయెంతో వుపయోగకరము. కాలేజి నిర్మాణం నుండి కేవలం విద్యార్థులకేకాక నగర ప్రజలకుకూడా అనేక వుపయోగాలున్నవి. కాలేజి అనేవరకు చాలామంది దిట్టమైన పుడికలైనవారు లెక్చరర్లుగా వస్తారు- నగరంలో పండితులు విద్యావంతుల సంఖ్య పెరిగితేనమాజానికి వారు యెంతో మార్గదర్శకులౌతారు. ఈ కార్యము నిర్విఘ్నంగా త్వరలో రూపొందాలనీ అందుకందరు కలసి పనిచేయండి అన్నారు ప్రసిద్ధబ్బారావుగారు.

శ్రీ రఘురామరావుగారు మాట్లాడుతూ తాము చదువుకున్న నాటి తమ కన్న నేటి విద్యార్థులు అదృష్టవంతులు, నైజాంలో ఆనాడు యేజిల్లా కేంద్రంలోకూడా కాలేజీలులేవు. ఈనాడు ప్రతి తాలూకా కొరకుఅవతరిస్తున్నవి. ప్రజలు పట్టుపట్టిసమైక్యంతో పనిచేస్తే యీలాంటి కార్యాలకు యే అధికారిక ముద్రలైనా సులభంగానే లభించి తీరుతవి అన్నారు.

శ్రీ సత్యారెడ్డి తమ తుదిపలుకుల్లో ఈకళాశాల కృషిలో శ్రీ పాగాపుల్లారెడ్డిగారు రెండు మాసములనుండి నిర్విరామంగా కృషిచేస్తున్నారనీపుల్లారెడ్డిగారితో పాటు నిర్విరామంగా యేకదీక్షతో మాను కృషిచేసి కాలేజిని నెలకొల్పుకామంటూ యీనాడు తాము ఉభయులూ శ్రీ కృష్ణరాంభూపాలుగారలు కాలేజి సమస్య ఒకకేకాక తుంగభద్రా కాల్వనీటి సాధన విషయములో కూడ యెంత మేరకైనా ప్రభుత్వంతో పోరాడి సాధించనిశ్చయించుకున్నామంటూ ప్రజలు యెంత వుత్సాహంతో సహకరించితే అంత త్వరగా యీ కార్యక్రమములు సఫలమవుతవన్నారు.

ప్రాగ్జ్యోతి కావ్యగానం

గద్వాల అక్టోబర్ 8

గద్వాల ఉన్నత పాఠశాలలోయీ నెల 1వ తేదీనాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మేడిపాటి సూర్యారెడ్డిగారి అధ్యక్షతలో సాహిత్య సభ జరిగినది. అనంతపురములోని పాయిబాబా నేషనల్ హైస్కూలు రిటైర్డు హెడ్మాష్టరు శ్రీ గుంటి సుబ్రహ్మణ్య శర్మగారు దాదాపు 2000 పద్యములుగల తమ రచించిన "ప్రాగ్జ్యోతి"అనే బుద్ధదేవుని చరిత్రలోనుండి కొన్ని ఘట్టాలు కావ్యగానంచేశారు. విద్యార్థి సంఘంవారు శ్రీ శర్మగారిని యథాశక్తి సత్కరించినారు.

అదేరోజు(1-10-59)సాయంత్రం స్థానిక బాలికా పాఠశాలలో గడియారం వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారి కావ్యగానం జరిగినది. బాలికాపాఠశాలవారు కవిగారికి అప్పటికప్పుడు వసూలుచేసి యథోచిత సన్మానంచేసినారు. శ్రీ శర్మగారికి స్థానికసెంటల్ ప్రైమరీ పాఠశాల వుపాధ్యాయవర్గం వారు కూడా సభ జరిపి సన్మానించినారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 9

ప్రారంభం	32-15
ముగింపు	32-12

జనరల్ అసెంబ్లీలో నిరాయుధీకరణ

ఎజండాలో ప్రథమస్థానం యివ్వాలని రాజకీయ కమిటీ ఏకగ్రీవ నిర్ణయం

న్యూయార్క్, అక్టో 9

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ కమిటీ తన ఎజండాలో కృశ్చేవ్ ప్రతిపాదించిన నిరాయుధీకరణను ప్రథమ అంశంగా చేయడానికి ఏకగ్రీవంగా నిర్ణయించినది. కృశ్చేవ్ ప్రతిపాదన తరువాత మరోనాల్గు అంశాలు యిందున్నవి.

నిరాయుధీకరణ సమస్యఅనంతరం సభ్యులు ఎజండాలో ఏవ అంశాల్ని చేర్చాలనే విషయాన్ని సభ్యులు పరిశీలిస్తారు-

---

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో

19 వ తేదీ సోమవారం సాయంత్రం 6 నుంచి సంగీత విద్వాన్ శ్రీ బి. సి. వెంకటేశన్ అండ్ పార్టీ గానసభ జరుగును. 28 వ తేదీ సోమవారం సాయంత్రం 6-30 నుంచి డాక్టరు రావాడ సత్యనారాయణ రేడియో అంటే ఏమిటి? అనే విషయంపై ప్రసంగిస్తారు.

[ఒకటవ పేజీతరువాయి]

బాల సాహిత్యం

బాల సాహిత్యం భారతీయ భాషలలో దాదాపు మృగ్యంగా ఉంది. ఈ రంగంలో జరుగవలసిన కృషి ఎంతగానో కనిపిస్తున్నది అని శ్రీ కబీర్ పేర్కొని బాల సాహిత్య సృష్టికై పరిషత్తు చేసిన కృషిని అభినందించారు.

"భారతీయ భాషల్లో ప్రజా సాహిత్య నిర్మాణం తక్షణ కర్తవ్యం. ఉన్నతస్థాయి సాహిత్యాన్ని తర్వాత నిర్మించుకోవచ్చు. ఇందుకొక ప్రాతిపదిక అవసరం- మానవ వైజ్ఞానిక రంగంలోనిపరిణతియాన్ని గూర్చి ప్రతి భారతీయ భాషలోనూ కొన్ని గంధాల్ని ప్రచురించడం ద్వారా పదివన్నెంబేళ్ళలో భాషాభివృద్ధికి విశాల ప్రాతిపదికను రచించవచ్చును- ఇందుకు ఒక పర్యాలోచనాబద్ధంగా కృషి సాగాలి- పరిషత్తువంటి సంస్థలు యీ రంగంలో ఎంతైనా పని చేయగలవు-మరొకరెండోచేసిన పనే తిరిగి చేపడుతున్నామేమో అనిఅనుమానించాల్సినఅవసరం లేనంత విస్తృత రంగమిది" అని కూడా హుమాయూన్ కబీర్ అన్నారు-

విదేశీ భాషల ఆవశ్యకత

ఇంగ్లీషు, తదితర అభివృద్ధికర విదేశీ భాషలలో విజ్ఞానం సముపార్జించడంతోపాటుగానే భారతీయ భాషల అభివృద్ధి సాధన సాగగలదని కూడా శ్రీ కబీర్ అన్నారు- లాటిన్, గ్రీకు మున్నగు సమగ్ర భాషలనుండి పుడికిపుచ్చుకొని ఐరోపీయ భాషలు అభివృద్ధి చెందాయి- సంస్కృతం, పాలి, అరబిక్, పర్షియన్ భాషలతో సంబంధంవల్ల భారతీయభాషలు సంపన్నమయ్యాయి-ఇప్పుడు వీటి అభివృద్ధికి ఆంగ్లభాషతో ఎక్కువ పాన్నిహత్యం అవసరం అని శ్రీ కబీర్ తెలిపారు-

విదేశ భాషలు తెలిసినవారు

ప్రతివారూ ఆ భాషలో తమకు కలిగిన విజ్ఞానాన్ని ఆధారపరచుకొని తెలుగులో ఒక గంథాన్ని రచించడానికి పూనుకోవాలనీ అందువల్ల ప్రణాళికబద్ధంగా విదేశీ గంథాలను భారత భాషల్లోకి తర్జుమా చేసుకోవాలనీ శ్రీ కబీర్ సూచించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ దేవులపల్లి రామానుజరావు కృతజ్ఞతాభి వందనాలు సమర్పించారు-

రాష్ట్ర హోం శాఖామంత్రి

శ్రీ మందుముల నరసింగరావు 8-10-59 తేదీ సాయంత్రం 3-30 గం-లకు బయలుదేరి కల్వకుర్తి వెళ్ళినారు- అక్కడినుంచి శాళ్ళకొండపల్లికూడా వెళ్ళి 10-10-59 తేదీ సాయంత్రం 5-30 గం-లకు హైదరాబాదుకు చేరుకుంటారు.

హోం మంత్రి 11.10.59 తేదీ ఉ. 7 గం-లకు బయలుదేరి పాడిసగర్ వెళ్ళుతారు. ఆచట ప్రధాన మంత్రిచే జరుపబడు పంచాయతీ సమితి జిల్లాకు ప్రారంభోత్సవంలో పాల్గొని ఆదే రోజు రాత్రి 12-30 గం-లకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

జడ్‌చర్ల ఎలక్ట్రిసిటీని స్వాధీనపర